

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## టెట్ ఫలితాలు విడుదల

- అర్హత సాధించిన వారికి మంత్రి లోకేష్ శుభాకాంక్షలు
- యువత, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని స్పష్టీకరణ

7

# ఇక అమరావతి పరుగులు



- అభివృద్ధి పనులకు తొలగిన అడ్డంకులు
- పాత టెండర్లకు త్వరలోనే ఫుల్‌స్టాప్
- సాంకేతిక కమిటీ నివేదికకు ఆమోదం
- డిశంబరు 31లోపు నూతన టెండర్లు
- హైకోర్టు, అసెంబ్లీ భవనాలకు జనవరి లోపు..
- మూడేళ్లలో అమరావతి అభివృద్ధి పనులు పూర్తి
- రాష్ట్ర పురపాలక మంత్రి పొంగూరు నారాయణ వెల్లడి

2

## 2026 నాటికి 7.6లక్షల ఇళ్లు

- లక్ష్యం నిర్దేశించిన సీఎం చంద్రబాబు
- గృహ నిర్మాణ శాఖపై సీఎం సమీక్ష

2

## సహజ సేద్యమే.. గేమ్‌ఛేంజర్!

- రానున్న రోజులన్నీ ప్రకృతి వ్యవసాయానిదే
- రైతులకు ఇప్పటినుంచే అవగాహన కల్పించండి
- టెక్నాలజీతో సాగు ఖర్చులకు చెక్ పెట్టాలి
- అగ్రి డీప్ టెక్‌లో దేశానికి ఏపీ దిక్సూచి
- డ్రోన్ కల్చర్‌తో అగ్రికల్చర్‌లో అద్భుత ఫలితాలు
- రబీనుంచి రైతులకు పాత పద్ధతిలోనే భీమా
- రాష్ట్రంలో సాగు తీరుపై సీఎం చంద్రబాబు సమీక్ష

6

## ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా పెంపు

- 2 నుంచి 3 శాతానికి పెంచుతూ సర్కారు నిర్ణయం
- ఒలింపిక్, ఏషియన్ గేమ్స్ విజేతలకు భారీ నజరానాలు
- రూ.75 లక్షల నుంచి రూ.7 కోట్లకు పెంపు
- దేశంలోనే ఉత్తమ క్రీడా విధానానికి శ్రీకారం
- నాలుగు అంశాలతో క్రీడా కేంద్రంగా ఏపీ..
- 'స్పోర్ట్స్ ఫర్ ఆల్'ను ఆమోదించిన సీఎం చంద్రబాబు

5

## సీఎం దృష్టికి యురేనియం ఆందోళనలు

- కర్నూలు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నిమ్మల

6

## కష్టాలు తీర్చి కన్నీరు తుడుస్తూ.. ఆపన్నులకు అండగా మంత్రి లోకేష్

- సమస్యల పరిష్కారమే ఏకైక అజెండాగా సాగుతున్న ప్రజాదర్బార్
- కూటమి ప్రభుత్వంలో ఇప్పటివరకు 45 ప్రజాదర్బార్‌ల నిర్వహణ
- ప్రజల నుంచి 4,753 విజ్ఞప్తులు స్వీకరించిన మంత్రి లోకేష్

7



## ఇప్పటికీ పీడిస్తున్న గత ప్రభుత్వ పాపాలు

- ఐదేళ్లలో వ్యవస్థల విధ్వంసం, అరాచకశక్తులకు అందలం
- పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేసి, ఇష్టానికి వాడుకున్నారు
- ఇప్పటికీ అదే అలసత్వం, అందుకే చిన్నారులు, మహిళలపై వరుస దారుణాలు
- క్రిమినల్‌కు కులం, మతం వర్తించవు
- నేరాల అదుపునకు పోలీసులు కఠినంగా వ్యవహరించాలి
- నేను హోం శాఖ తీసుకుంటే పరిస్థితి వేరేగా ఉంటుంది
- కూటమి ఐక్యతను వ్యక్తులు దెబ్బ తీయలేరు
- పిఠాపురం అభివృద్ధికి 'పాడా' ఏర్పాటు
- ఉచిత ఇసుక ప్రజల హక్కు. క్షేత్రస్థాయిలో జులుం చేసేవారిపై తిరగబడండి
- గొల్లప్రోలు సభలో డిప్యూటీ సీఎం పవన్ ఉద్ఘాటన



8

## వైసీపీ ఎమ్మెల్యే అండతో అక్రమ కేసులు

- పేద విద్యార్థుల చదువుకు వైసీపీ తిలోదకాలు
- భూమి సాగుచేసుకోనివ్వకుండా వైసీపీ నేతల బెదిరింపులు
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో పెద్దఎత్తున బాధితుల అర్జీలు
- వినతులు స్వీకరించిన మంత్రి కొండపల్లి, నేతలు



- వివరాలు 9లో..

## రూ.500 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి

- మంత్రుల కమిటీ వెల్లడి
- నిత్యావసరాల ధరల నియంత్రణపై చర్చ
- సబ్సిడీ ధరలపై బియ్యం, కందిపప్పు, పంచదార, పామాయిల్ విక్రయాలకు ఆదేశం
- సమావేశంలో పాల్గొన్న మంత్రులు నాదెండ్ల, పయ్యావుల, అచ్చెన్నాయుడు



- వివరాలు 10లో..


లోపలి పేజీల్లో..

### విద్యావ్యవస్థకు శాపంలా జగన్ జమానా

- 2.3 లక్షల విద్యార్థులు పాఠశాలలను వదిలేశారు
- కమీషన్ల కోసం పిచ్చి ప్రయోగాలు
- లోపభూయిష్ట విధానాలతో పాఠశాలలు సర్వనాశనం
- జగన్, వైసీపీ నేతలు జవాబు చెప్పాలి
- టీడీపీ అధికార ప్రతినిధి నీలయపాలెం విజయ్ కుమార్ ధ్వజం

10

### కోడెలకు టీడీపీలో ఎప్పుడూ సముచిత స్థానం

- ఆయన గౌరవ మర్యాదలకు ఎక్కడా భంగం వాటిల్లదు
- ఆయన విగ్రహం దొంగచాటుగా పెట్టాల్సిన అవసరం లేదు
- ఘనంగా అందరి సమక్షంలో ఆవిష్కరిస్తాం
- మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టీకరణ

11




# ఇక అమరావతి పరుగులు

- అభివృద్ధి పనులకు తొలగిన అడ్డంకులు
- పాత టెండర్లకు త్వరలోనే ఫుల్‌స్టాప్
- సాంకేతిక కమిటీ నివేదికకు ఆమోదం
- డిశంబరు 31లోపు నూతన టెండర్లు
- హైకోర్టు, అసెంబ్లీ భవనాలకు జనవరి లోపు..
- మూడేళ్లలో అమరావతి అభివృద్ధి పనులు పూర్తి

సీఎం సమీక్ష అనంతరం రాష్ట్ర పురపాలక మంత్రి నారాయణ వెల్లడి



అమరావతి, నవంబరు 4: అమరావతి అభివృద్ధి పనులకు అడ్డంకిగావున్న పాత టెండర్లను ముగించే మార్గం సుగమమైందని, త్వరలోనే కొత్త టెండర్లను పిలిచే ప్రక్రియ ప్రారంభించి వచ్చే మూడేళ్లలో అమరావతి అభివృద్ధి పనులన్నింటినీ పూర్తి చేస్తామని రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఏపీ సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీఏ 39వ అథారిటీ సమావేశం జరిగింది. సమావేశంలో నిలిచిపోయిన అమరావతి రాజధాని నిర్మాణాలపై ఏర్పాటైన టెక్నికల్ కమిటీ ఇచ్చిన నివేదికపై చర్చించారు. 2019లో వైకాపా ప్రభుత్వం పనులు నిలిపివేయడంతో వచ్చిన ఇబ్బందులను అధ్యయనం చేసి టెక్నికల్ కమిటీ ఈ నివేదిక సమర్పించింది. రాజధాని నిర్మాణానికి టెండర్లు పొందిన సంస్థలతో వివాదాలు పరిష్కరించేందుకు, మళ్లీ పనులు ప్రారంభించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ పలు సూచనలు చేసింది. కమిటీ సూచనలు, అదనపు ఆర్థిక భారంవంటి అంశాలపై సీఆర్డీఏ సమావేశంలో చర్చించారు. సమావేశంలో సాగిన చర్చల సారాంశాన్ని సోమవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మున్సిపల్ మంత్రి నారాయణ వెల్లడించారు. రాజధాని అమరావతి అభివృద్ధి పనులకు సంబంధించి పలు నిర్ణయాలు తీసుకున్నట్టు మంత్రి నారాయణ వెల్లడించారు. 2014-19 మధ్యకాలంలో రూ.41 వేల కోట్ల విలువైన టెండర్లను పిలిచి, వాటిలో దాదాపు రూ.35 వేల కోట్ల విలువైన పనులను ప్రారంభించామన్నారు. వీటిలో హైకోర్టు, అసెంబ్లీ భవనాలతోపాటు ప్రధాన రహదారులు, ఇతర రహదారులు, హైకోర్టు జడ్జిలు, మంత్రులు, అధికారుల వసతి గృహాల నిర్మాణాలకు సంబంధించిన పలు పనులను చేపట్టామన్నారు. అయితే గత ప్రభుత్వం మూడు రాజధానులంటూ ఈ పనులన్నింటినీ నిర్లక్ష్యం చేసిందని గుర్తు చేశారు. పనులను ప్రారంభించిన పలు కాంట్రాక్టు ఏజన్సీలు నిర్వహించిన పనులకూ బిల్లులు చెల్లించకుండా పెద్దఎత్తున బకాయిలను పెట్టడం జరిగిందన్నారు. ఈ పాత టెండర్లకు సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించిన తదుపరే కొత్త టెండర్లను పిలవాలనే ఉద్దేశ్యంతో పాత టెండర్లను క్లోజ్ చేసేందుకు విధి విధానాలను రూపొందించేందుకు చీఫ్ ఇంజనీర్లతో కూడిన సాంకేతిక కమిటీని జూలై 24న ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దాదాపు 23 పాయింట్లతో అక్టోబరు 29న ఆ కమిటీ ఒక నివేదికను ప్రభుత్వానికి అందచేసినట్టు మంత్రి నారాయణ వివరించారు. నేటి సీఆర్డీఏ సమావేశంలో ఆ నివేదికపై పూర్తిస్థాయిలో చర్చించిన తదుపరి ఆమోదించామన్నారు. కమిటీ సిఫార్సు చేసిన 23 ప్రతిపాదనల ప్రకారం పాత టెండర్లు అన్నింటినీ క్లోజ్ చేసిన తదుపరి, కొత్త టెండర్లను పిలవడం జరుగుతుందన్నారు. హైకోర్టు, అసెంబ్లీ వినా మిగతా పనులకు డిశంబరు 31లోపు మరియు హైకోర్టు, అసెంబ్లీ భవన నిర్మాణాలకు జనవరిలోపు కొత్త టెండర్లు పిలుస్తామని మంత్రి వివరించారు. రానున్న మూడేళ్లలో అమరావతి అభివృద్ధి పనులన్నీ పూర్తి చేయడం జరుగుతుందని, ఐదేళ్లలో ప్రపంచంలోని ఐదు ఉత్తమ నగరాల్లో అమరావతి ఒకటిగా విరాజిల్లుతుందనే ఆశాభావాన్ని మంత్రి నారాయణ వ్యక్తం చేశారు.

అమరావతి అభివద్ధి పనులకు సంబంధించి ప్రపంచ బ్యాంక్ రూ.15 వేల కోట్లు ఇవ్వడానికి అంగీకారం తెలిపిందని, అయితే వరద నివారణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని ఆ బ్యాంకు ప్రతినిధులు కోరడం జరిగిందన్నారు. అందుకు తగ్గట్టుగా అమరావతి రాజధాని 217చ.కి. కోర్ క్యాపిటల్ పరిధిలోను, మరియు బయట పలుచోట్ల రిజర్వాయర్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన తెలిపారు. క్యాపిటల్ సిటీ పరిధిలో కొండవీటి, పాలవాగు, గ్రావిటీ కెనాల్ రిజర్వాయర్లను మరియు క్యాపిటల్ సిటీకి బయట నీరుకొండ, కృష్ణాయపాలెం, శాఖమూరు మరియు ఉండవల్లి ప్రాంతాల్లో స్టోరేజ్ రిజర్వాయర్లను నెదర్లాండ్ డిజైన్ల ప్రకారం నిర్మించనున్నట్టు ఆయన తెలిపారు. అమరావతి చుట్టూ బైపాస్ రహదారులు నిర్మాణం జరుగుతున్నప్పటికీ.. గతంలో నిర్ణయించిన ప్రకారం ఇన్నర్ రింగ్ రోడ్డు, ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణం చేపడతామని మంత్రి స్పష్టం చేశారు.

## విద్యుదాఘాతంతో నలుగురు మృతి చెందిన ఘటనపై

- సీఎం చంద్రబాబు విచారం

అమరావతి (చైతన్య రథం): తూర్పుగోదావరి జిల్లాలో విద్యుదాఘాతంతో నలుగురు మృతి చెందిన ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఉండ్రాజవరం మండలం తాడిపర్రులో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ సందర్భంగా ఫ్లెక్సీ కడుతూ వీర్రాజు, నాగేంద్ర, మణికంఠ, కృష్ణ అనే నలుగురు మృతి చెందడంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో మరో వ్యక్తి తీవ్రంగా గాయపడటం బాధాకరమన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు.

# 2026 నాటికి 7.6లక్షల ఇళ్లు

లక్ష్యం నిర్దేశించిన సీఎం చంద్రబాబు - గృహ నిర్మాణ శాఖపై సీఎం సమీక్ష





అమరావతి (చైతన్య రథం): గృహ నిర్మాణ శాఖపై సీఎం చంద్రబాబు సోమవారం సమీక్ష నిర్వహించారు. 2029 నాటికి అర్హులందరికీ ఇళ్లు నిర్మించే లక్ష్యంతో పని చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో పీఎంఏవై 2.0 పథకం ప్రారంభించేందుకు కేంద్రంతో ఎంఓయూ కుదుర్చుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటయ్యాక పీఎంఏవై అర్బన్ కింద 58,578 ఇళ్లు, పీఎంఏవై గ్రామీణం కింద 17,197 ఇళ్లు నిర్మించినట్లు అధికారులు సీఎంకు వివరించారు. లక్ష ఇళ్లు డిసెంబరు నాటికి పూర్తవుతాయని, లబ్ధిదారులకు ఇంటి తాళాలు అప్పగించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు అధికారులు సీఎంకు వివరించారు. 2026 నాటికి మరో 7.60 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. డ్రోన్ల ద్వారా ఇళ్ల నిర్మాణ నాణ్యత, కొలుతలు తీసుకునేందుకు గృహనిర్మాణ శాఖ పైలట్ ప్రాజెక్ట్ చేపట్టిందని అధికారులు వివరించారు. ఇదే సాంకేతికతను పెద్ద లేఅవుట్లలోనూ వినియోగించాలని సీఎం ఆదేశించారు. ఆయా శాఖల సమన్వయంతో అన్ని లేఅవుట్‌లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సీఎం ఆదేశించారు. 597మందిని డిప్యుటేషన్ ద్వారా గృహ నిర్మాణ శాఖలోకి తీసుకునేందుకు సీఎం అంగీకారం తెలిపారు. సమీక్షలో మంత్రి కొలుసు పార్థసారథి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సాక్షి ఎడిటర్ వర్ధెల్లి మురళి అబద్ధాల కుతంత్రం

సాక్షి ఎడిటర్ వర్ధెల్లి మురళి అబద్దాల కుతంత్రం

అవినీతి పుత్రిక సాక్షి మీడియా ఎడిటర్ వర్ధెల్లి మురళి ప్రతి ఆదివారం ఆ పత్రికలో అబద్దాల కాలుష్యం వెదజల్లుతున్నాడు. మురళి కాలమ్ జనతంత్రం కాదు.. అది అబద్దాల కుతంత్రం.

***1. మురళి అబద్ధపు ఆరోపణ***

***'చంద్రబాబు ఎప్పుడూ అబద్ధాలే చెబుతారు'.***

నిప్పులాంటి నిజం: వివేకా హత్య 'నారాసుర రక్త చరిత్ర' అని అబద్ధాలు చెప్పింది జగన్ కాదా? అది రాసింది, ప్రసారం చేసిందీ నీ సాక్షి కాదా? పింక్ డైమెండ్ చంద్రబాబు ఇంట్లో ఉందని అబద్ధాలు మాట్లాడింది జగన్ ముఠా కాదా? వివేకా గుండెపోటులాంటి అబద్దాలు ప్రసారం చేసింది, రాసింది సాక్షి మీడియానే.

- జగన్ దుష్ట లక్షణాల్ని చంద్రబాబుకు అంటగట్టి రాసిన అబద్ధమే వందసార్లు రాయడం సాక్షి మీడియా ట్రేడ్ మార్క్
- చంద్రబాబుపై అబద్ధపు ఆరోపణలతో 38 కోర్టు కేసులు, సభా సంఘాలు వేసి ఒకదానికి కూడా కోర్టులో రుజువులు చూపలేక చేతులెత్తేసి, కోర్టులో మొట్టికాయలు వేయించుకున్నది నీ యజమాని జగన్ ముఠా కాదా మురళీ? జగన్‌పై వచ్చిన ఆరోపణలకు సిబీఐ చార్జిషీటు వేసింది, ఆస్తులు జప్తు చేయడం కూడా జరిగింది. చివరకు సాక్షి మీడియా కూడా అవినీతి కేసుల్లో ఉంది.

***2. వర్ధెల్లి మురళి అబద్ధపు ఆరోపణ***

ప్రభుత్వ వైఫల్యాల డైవర్షన్ కోసం షర్మిల ఆస్తుల వివాదం, కృష్ణా నదిలో బోట్ల వివాదం, విజయమ్మ వాహనానికి ప్రమాదం తెరపైకి తెచ్చారు.

నిప్పులాంటి నిజం: ప్రతిపక్ష నేతగా జగన్ వైఫల్యం చెందాడుగాని చంద్రబాబు ప్రభుత్వం వైఫల్యం చెందలేదు. పాలనా పగ్గాలు చేపట్టి ఇంకా ఐదు నెలలు కూడ నిండలేదు. జగన్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దివాళా తీయించినా తన అనుభవం, ప్రతిష్ట, కఠోర కష్టంతో చంద్రబాబు 150కి పైగా మంచి పనులు చేశారు.

1. రూ.4 వేలు పింఛన్ 1వ తేదీనే ఇంటివద్ద ఇస్తున్నారు. 1వ తేదీనే జీతాలు, పెన్షన్లు ఇస్తున్నారు. ప్రకృతి విపత్తు సహాయం హెక్టారుకు రూ.25 వేలిచ్చారు.
2. 175 అన్న క్యాంటీన్లతో పేదల ఆకలి తీరుస్తున్నారు.
3. కోటిమందికి పైగా ఉచిత సిలిండర్‌లు ఇస్తున్నారు.
4. ఉచిత ఇసుక ఇచ్చి 125 వృత్తుల వ్యాపారాల్ని నిలబెట్టారు.
5. విషపూరిత మద్యం రద్దుచేసి, రూ.99లకే నాణ్యమైన మద్యం ఇస్తున్నారు.
6. గుంతలు లేని రోడ్లు వేస్తున్నారు.
7. ధాన్యం బకాయిలు రూ.1,640 కోట్లు చెల్లించారు.
8. కేంద్రం నుండి పోలవరం నదుల అనుసంధానానికి రూ.15 వేల కోట్లు, అమరావతికి రూ.12 వేల కోట్లు సాధించారు.
9. లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించి ఉద్యోగాల కల్పనకు బాటలు వేస్తున్నారు.
10. రాయలసీమ, ఉత్తరాంధ్ర, ప్రకాశం జిల్లాలకు కేంద్రం నుండి ప్రత్యేక ప్యాకేజీ సాధించారు.

ఇలా 150కి పైగా మంచి పనులు చేసిన ప్రభుత్వం మరేదైనా ఉందా? ప్రభుత్వం వైఫల్యం చెందిందనేది పచ్చి అబద్దం. జగనే ప్రతిపక్ష నేతగా వైఫల్యంచెంది డైవర్షన్ రాజకీయాలు, శవ రాజకీయాలు చేస్తున్నాడు. అబద్దాలు, విద్వేషాలపై ఆధారపడ్డాడు.

2019లో మొదటి 5 నెలల్లో జగన్ ప్రభుత్వం పింఛన్లు రూ.250, ఆటో డ్రైవర్‌కు రూ.10 వేలు ఇవ్వడం తప్ప మరే నవరత్న హామీని అమలు చేయలేదు.

- వైఫల్యం చెందింది జగనేగానీ కూటమి ప్రభుత్వం కాదు.
- డైవర్షన్ పాలిటిక్స్, శవ రాజకీయాలు చేస్తున్నది జగనే.
- తల్లికి, చెల్లికి ద్రోహం చేసింది కూడా జగనే. తల్లి కొత్త కారుకు ఎందుకు ప్రమాదం జరిగింది?
- ప్రకాశం బ్యారేజీని పెద్ద ఇనుప బోట్లతో ఢీకొట్టించే కుట్ర చేసింది మీ పార్టీవారే.
- తునిలో రత్నాచల్ రైలును నిలువునా తగులబెట్టింది వైకాపా మూకలే.

***3. వర్ధెల్లి మురళి అబద్ధపు ఆరోపణ***

'అమరావతి తాత్కాలిక సచివాలయానికే సుమారు వెయ్యి కోట్లు ఖర్చు అయింది"

నిప్పులాంటి నిజం: సచివాలయానికి వెయ్యి కోట్లు ఖర్చు అనేది పచ్చి అబద్దం. సచివాలయం ఐదు బ్లాకులు, అసెంబ్లీ, కౌన్సిల్, పార్కింగ్, గ్రీనరీ, ఫర్నీచర్, రోడ్లు చట్టబద్ధ శాశ్వత నిర్మాణాలకైన ఖర్చును, జగన్ నిర్మించిన రిషికొండ విలాస ప్యాలెస్‌కు ముడి పెట్టడం కుతంత్రం కాదా మురళీ? రుషికొండ విలాస భవనాలు, పర్యావరణ చట్టాలు, సీఆర్‌జెడ్‌కు విరుద్ధంగా నిర్మించారు. చట్టబద్ధమైన అసెంబ్లీ భవన నిర్మాణానికి చదరపు అడుగుకు రూ.5,332, హైకోర్టు భవన నిర్మాణాలకు చదరపు అడుగుకు రూ.3,666 మాత్రమే ఖర్చు అయింది. ఇంతకన్నా రుషికొండ ప్యాలెస్‌కు ఎంతో పెద్దమొత్తం ఖర్చవ్వడం నిజం.

***4. వర్ధెల్లి మురళి అబద్ధపు ఆరోపణ***

"రుషి పుంగవులు తపస్సు చేసిన ఋషికొండను ధ్వంసం చేసి జగన్ సర్కార్ ప్యాలెస్‌ను కట్టిందట.... హరిత రిసార్ట్ నిర్మించిందే టీడీపీ సర్కార్.

నిప్పులాంటి నిజం: రుషులపై వెటకారం చేస్తే మీ చైర్మన్ భారతి దగ్గర మార్కులు వస్తాయేమోగాని.. ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదు. హరిత రిసార్ట్సుపై గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసులు లేవు. పైగా దానివల్ల ప్రభుత్వానికి ఆదాయం వచ్చింది. రిషికొండ ప్యాలెస్‌పై గ్రీన్ ట్రిబ్యునల్‌లో పర్యావరణవేత్తలు కేసులు ఎందుకు వేశారు? ఈ ప్యాలెస్‌వల్ల ప్రభుత్వానికి ఆదాయం లేకపోగా వైట్ ఎలిఫెంట్ ఎందుకు అయింది? మీ యజమాని విలాసం కోసం రూ.430 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేయడమేకాక హరిత రిసార్ట్సు నుంచి వచ్చే ఆదాయం పోయింది. వందల కోట్ల పర్యావరణ విధ్వంసం జరిగింది. ఇలాంటి ప్యాలెస్‌ను హరిత రిసోర్ట్సుతో, అమరావతి ఐకానిక్ భవనాలతో పోల్చడం కుతంత్రం కాదా మురళీ?

–చంద్రబాబు నిర్మించిన ఒక్క హైటెక్ టవర్ ఒక సైబరాబాద్ సృష్టికి కారణమై ఉమ్మడి రాష్ట్రంలోని ప్రతి పల్లె నుండి 30 లక్షల మంది ఉపాధి, ఉద్యోగాలు పొందుతున్నది నిజం కాదా మురళీ? రిషికొండ ప్యాలెస్‌వల్ల ఎన్ని లక్షల ఉద్యోగాలు వస్తాయి?

***5. వర్ధెల్లి మురళి అబద్ధపు ఆరోపణ:***

'కొత్తగా ఏయే భవనాలు నిర్మిస్తున్నారో, ఎందుకోసం నిర్మిస్తున్నారో తెలియజేస్తూ 2021లోనే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వశాఖకు వివరాలు అందజేసింది. తెలుగుదేశం, మిత్రపక్షాలు జగన్మోహన్‌రెడ్డి నివసించడం కోసమే ప్రభుత్వ భవనాన్ని నిర్మిస్తున్నారని ప్రచారం మొదలుపెట్టాయి.'

నిప్పులాంటి నిజం: జగన్ విలాస నివాసానికి కాకపోతే రూ.430 కోట్ల ప్రజాధనం ఎందుకు తగలేస్తారు? పర్యావరణ చట్టాలు, మున్సిపల్ చట్టాలు ఎందుకు ఉల్లంఘిస్తారు? అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖకు నిజాలు ఎందుకు దాచారు? ప్రభుత్వ అవసరాలకే అయితే ప్రతిపక్ష నేతల్ని, మీడియాను రిషికొండ చూడకుండా ఎందుకు అడ్డుకున్నారు? సిఆర్‌జెడ్ నిబంధనలు ఎందుకు ఉల్లంఘించారు? జగన్‌రెడ్డి విలాస పురుషుడని ఎలహంక, లోటస్‌పాండ్, తాడేపల్లి ప్యాలెస్‌లు స్పష్టం చేయడం లేదా? ప్రజాస్వామ్య ప్రభుత్వంలో రాచరికపు పోకడల్ని ప్రజలు సహించరు.



**- గురజాల మాల్యాద్రి,**

చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

# రాజధానికి వితరణ

## - సీఎంకు చెక్కు అందించిన మంత్రులు మండిపల్లి, అచ్చెన్న





అమరావతి (చైతన్య రథం): రాజధాని అమరావతి నిర్మాణం, అన్న క్యాంటీన్ నిర్వహణకు రాయచోటి నియోజకవర్గానికి చెందిన వ్యాపారస్తులు, వర్తక సంఘాలు రూ.10 లక్షల రూపాయల విరాళాన్ని అందజేశారు. సంబంధిత చెక్కులను అమరావతి సచివాలయంలో సీఎం చంద్రబాబుకి రాష్ట్ర రవాణా, యువజన క్రీడా మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి అందజేశారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి ఆప్కాబ్ బ్యాంకునుంచి రూ.1.16 కోట్లు, ఆప్కాబ్ ఉద్యోగులు 8,06,597 విరాళాన్ని అందించారు. రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు చేతుల మీదుగా సీఎం సహాయ నిధికి చెక్‌ను అందించారు. సహకార శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ బాబు, ఆప్కాబ్ ఎండీ ఆర్‌ఎస్ రెడ్డి, సీజీయంలు వెంకటరత్నం, రామచంద్రయ్య, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ముప్పైయేళ్ల చంద్రన్న స్మార్ట్ అండ్ హార్డ్‌వర్క్

# అభివృద్ధి.. సంక్షేమం.. సామాజిక న్యాయానికి పట్టం

సెప్టెంబరు 1, 1995న శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా తొలుత బాధ్యతలు చేపట్టి సెప్టెంబరు 1, 2024 నాటికి 30వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంలో.. మహోజ్వల విజయాలు కొన్ని.

విజనరీ లీడర్ మన చంద్రన్న




## విద్యా వికాసం-మానవ వనరుల అభివృద్ధి

1. కి.మీ.కి ఒక ప్రాథమిక పాఠశాల, 3 కి.మీ. ఒక ప్రాథమికోన్నత పాఠశాల, 5 కి.మీ.కి ఒక ఉన్నత పాఠశాల, మండలానికో ఇంటర్ కాలేజ్, రెవెన్యూ డివిజన్‌కు ఒక ఇంజనీరింగ్ కాలేజ్, జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్ స్థాపించి విద్యా విప్లవం తెచ్చారు చంద్రన్న
2. 38 వేల పాఠశాలలు నిర్మించి 2.32 లక్షల ఉపాధ్యాయుల్ని నియమించారు - 40,665 పాఠశాలల్లో మరుగుదొడ్లు, ఫర్నీచర్ సదుపాయం కల్పించారు.
3. ఉమ్మడి రాష్ట్రంలో 54 ఇంజనీరింగ్, 22 మెడికల్ కాలేజీలు, 38 పాలిటెక్నిక్, 14 బి-ఫార్మసీ, 95 ఎంసీఏ, 97 ఎంబీఏ, 1012 జూ.కాలేజీలు, 395 డిగ్రీ, 11 డైట్ కాలేజీలు ఏర్పాటు.
4. దేశంలోనే తొలిసారిగా 1998లో పాఠశాల యాజమాన్య చట్టం చేసి విద్య, వసతుల పర్యవేక్షణ కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో 91,858 కమిటీలు ఏర్పాటు చేశారు మన చంద్రన్న
5. రెసిడెన్షియల్ పాఠశాలలు 68 నుండి 392కి పెంచారు.
6. ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ విద్యా సౌకర్యం కల్పించారు - ఫైబర్ గ్రిడ్ అనుసంధానం.
7. బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల ఏర్పాటు - పైలెట్ ప్రాజెక్టుగా మున్సిపాలిటీల్లో ఇంగ్లీషు బోధన
8. 18,081 పాఠశాలల్లో టీవీలు, 7 వేల పాఠశాలల్లో వీసీపీలు, 48 వేల పాఠశాలలకు ఆర్‌సీపీలు సమకూర్చి నాడే బోధనలో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు మన చంద్రన్న
9. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయంబర్స్‌మెంటు ఇచ్చారు.
10. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం పెట్టారు.
11. బాలికలకు ఉచిత సైకిళ్లు ఇచ్చారు.
12. మన ఊరు-మన బడి, బడి పిలుస్తోంది లాంటి కార్యక్రమాలతో ప్రవేశాల నిష్పత్తి 79.15% నుండి 85.61 శాతానికి పెంచారు.
13. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం నాణ్యమైన విద్యలో ఏపీ దేశంలోనే 3వ స్థానంలో నిలిపారు చంద్రన్న - దీన్ని 19వ స్థానానికి దిగజార్చారు జగన్.



# ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా పెంపు

- నుంచి 3 శాతానికి పెంచుతూ సర్కారు నిర్ణయం
- ఒలింపిక్, ఏషియన్ గేమ్స్ విజేతలకు భారీ నజరానాలు
- రూ.75 లక్షల నుంచి రూ.7 కోట్లకు పెంపు
- దేశంలోనే ఉత్తమ క్రీడా విధానానికి శ్రీకారం
- నాలుగు అంశాలతో క్రీడా కేంద్రంగా ఏపీ..
- 'స్పోర్ట్స్ ఫర్ ఆల్'ను ఆమోదించిన సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొస్తోన్న క్రీడా విధానంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. అన్ని రాష్ట్రాలకంటే మిన్నగా ఏపీ స్పోర్ట్స్ నూతన పాలసీ ఉంటుందన్నారు. అందరికీ క్రీడలు అనే విధానంతో తీసుకువచ్చిన పాలసీపై అధికారులతో సీఎం చర్చించారు. రాష్ట్రాన్ని క్రీడా కేంద్రంగా మార్చేందుకు నాలుగు మిషన్ ఆబ్జెక్ట్స్‌తో పాలసీని సిద్ధం చేశారు. స్పోర్ట్స్ ఫర్ ఆల్, నర్చర్ టాలెంట్, స్పోర్ట్స్ ఎకో సిస్టం, గ్లోబల్ విజిబిలిటీ అనే అంశాల ప్రాతిపదికగా పాలసీ రూపొందించారు. ఈ నాలుగు మిషన్ ఆబ్జెక్ట్స్‌లో అందరికీ ఆటలు, టాలెంట్ గుర్తింపు, ప్రపంచస్థాయి శిక్షణ, ప్రోత్సాహకాలు, క్రీడాకారులకు మద్దతు, ఉద్యోగ భద్రత, ప్రపంచస్థాయి సౌకర్యాలు, క్రీడా సంఘాలతో సమన్వయం, టెక్నాలజీ వాడకం, ప్రైవేటు రంగంతో కలిసి పనిచేయడం, జాతీయ, అంతర్జాతీయస్థాయి ఈవెంట్స్ నిర్వహణ, స్పోర్ట్స్ టూరిజంవంటి అంశాలకు ప్రాధాన్యతనిచ్చారు. ఇతర రాష్ట్రాల్లో ఉన్న పాలసీలకంటే మెరుగైన అంశాలను చేర్చారు. గ్రామస్థాయి నుంచీ క్రీడల ప్రోత్సాహకానికి అవసరమైన ప్రణాళికను పొందుపరిచారు. ఇందులో భాగంగా పలు ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. ఇప్పటి వరకు ఉద్యోగాల్లో ఉన్న క్రీడా కోటా రిజర్వేషన్‌ను 2 శాతంనుంచి 3 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. యూనిఫాం సర్వీసెస్‌లో 3శాతం రిజర్వేషన్ ఇవ్వాలని పాలసీలో ప్రతిపాదించారు. శాప్‌లో గ్రేడ్ 3 కోచ్‌ల కోసం ఇంటర్నేషనల్ మెడల్స్ సాధించిన వారికి 50 శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. ఒలంపిక్స్, ఏషియన్ గేమ్స్, వరల్డ్ చాంపియన్స్, నేషనల్ గేమ్స్, ఖేలో ఇండియా గేమ్స్, నేషనల్ స్కూల్ గేమ్స్‌లో పతకాలు పొందినవారికి ఇచ్చే ప్రోత్సాహకాన్ని భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకు ఈ ప్రోత్సాహకాల్లో హర్యానా ముందుండగా.. ముఖ్యమంత్రి సూచనలతో కొత్త పాలసీలో అన్ని రాష్ట్రాలకంటే ఎక్కువ ప్రోత్సాహలు ప్రతిపాదించారు.

**పతకాలు సాధించే క్రీడాకారులకు భారీ ప్రోత్సాహకాలు**

పతకాలు సాధించే వారికి మంచి ప్రోత్సాహకాలు అందిస్తే క్రీడలపట్ల అందరికీ ఆసక్తి పెరుగుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. ఆటలు ఆడేవాళ్లకు గుర్తింపు, గౌరవం ఇవ్వాలని సీఎం అన్నారు. ఒలంపిక్స్‌లో బంగారు పతకం సాధించిన వారికి ఇప్పటి వరకు రూ.75 లక్షలు ఇస్తుండగా... దీన్ని ఇకపై రూ.7 కోట్లు ఇవ్వాలని నిర్ణయించారు. అలాగే రజత పతకం సాధించిన వారికి రూ.50 లక్షలు ఇస్తుండగా..... ఇకపై రూ.5 కోట్లు, కాంస్య పతకం సాధించిన వారికి ఇప్పటి వరకు రూ.30 లక్షలు ఇస్తుండగా ఇకపై రూ.3 కోట్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. అలాగే ఒలంపిక్స్‌లో పాల్గొన్న వారికి రూ.50 లక్షల చొప్పున ప్రోత్సాహకం ఇవ్వాలని సీఎం సూచించారు. అదేవిధంగా ఏషియన్ గేమ్స్‌లో బంగారు పతకం సాధించిన వారికి రూ.4 కోట్లు, రజత పతకం సాధించిన వారికి రూ.2 కోట్లు, కాంస్య పతకం సాధించిన వారికి రూ.1 కోటి చొప్పున ప్రోత్సాహకం ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. ఏషియన్స్ గేమ్స్‌లో పాల్గొన్న వారికి రూ.10 లక్షలు ఇవ్వాలని సూచించారు. వరల్డ్ ఛాంపియన్‌షిప్, వరల్డ్ కప్ పోటీల్లో బంగారు పతకం సాధించిన వారికి రూ.50 లక్షలు, రజతం సాధించిన వారికి రూ.35 లక్షలు, కాంస్యం సాధించిన వారికి రూ.25 లక్షలు ఇవ్వనున్నారు. నేషనల్ గేమ్స్‌లో బంగారు పథకం సాధించిన వారికి రూ.10 లక్షలు, రజతం సాధించిన వారికి రూ.5 లక్షలు, కాంస్య పథకం సాధించిన వారికి రూ.3 లక్షల ప్రోత్సాహం ఇవ్వాలని ప్రతిపాదనలు చేశారు. ఖేలో ఇండియా గేమ్స్, నేషనల్ స్కూల్ గేమ్స్‌లో బంగారు పతకం సాధించిన వారికి రూ.2.50 లక్షలు, రజత పతకం సాధించిన వారికి రూ.2 లక్షలు, కాంస్యం సాధించిన వారికి రూ.లక్ష చొప్పున ప్రోత్సాహం ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఒలింపిక్, ఏషియన్ గేమ్స్‌లో పతకాలు సాధించిన వారికి గ్రూప్-1 ఉద్యోగులుగా నియమిస్తామని తెలిపారు. అదేవిధంగా స్పోర్ట్స్ సిటీగా అమరావతిని రూపొందించడంతో పాటు తిరుపతి, వైజాగ్, అమరావతిలో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు ఏర్పాటు చేయాలన్నారు. కడప, విజయవాడ, విజయనగరం క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో విజయనగరం క్రీడా పాఠశాల గిరిజనుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలన్నారు. మండల, నియోజకవర్గ స్థాయిలో క్రీడా వికాస కేంద్రాలు, గ్రామ పంచాయతీల్లో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించాలన్నారు. ప్రస్తుతం దేశంలో అత్యంత పాపులర్ అయిన స్పోర్ట్స్ లీగ్స్‌లో ఏపీనుండి జట్లు ప్రాతినిధ్యం వహించేలా చూడాలన్నారు. ఏపీకి వరంగా సముద్ర తీరం, కొండలు, అడవులు ఉన్నాయని... మౌంటెయిన్ బైకింగ్, వాటర్ స్పోర్ట్స్, నేచర్ ఫోటోగ్రఫీ, ట్రెక్కింగ్‌వంటి వాటిని ఏర్పాటు చేయాలన్నారు. ఆటలు అంటే క్రికెట్ ఒక్కటే కాదని... అన్ని ఆటలను ప్రోత్సహించాలని సీఎం సూచించారు. ఆటలను తమ గోల్‌గా ఎంచుకునేవారికి ఉద్యోగ భద్రత కల్పిస్తే మంచి ఫలితాలు వస్తాయని... ఎక్కువమంది ఆవైపు ప్రయాణం చేస్తారని సీఎం అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తీసుకువచ్చిన విధానాలతో అనేకమంది క్రీడాకారులు తయారయ్యారని... వారు ఒలింపిక్స్‌లో సత్తా చాటారని సీఎం గుర్తు చేశారు. పీపీపీ విధానంతోపాటు.. స్వచ్ఛంధంగా ఆసక్తి చూపే వ్యక్తులు, సంస్థల ద్వారా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలన్నారు. ఈ సూచనల ప్రకారం మార్పులు చేసి కేబినెట్‌లో నూతన పాలసీ తీసుకురావాలని సీఎం అధికారులను ఆదేశించారు. సమీక్షలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీవారిని సేవలో హోంమంత్రి అనిత

- అనంతరం టీటీడీ ఈవో శ్యామలరావుతో సమావేశం
- నక్కపల్లి ఉపమాక శ్రీకల్కి వేంకటేశ్వరస్వామి ఆలయాభివృద్ధిపై చర్చ



తిరుమల (చైతన్యరథం): తిరుపతి శ్రీవేంకటేశ్వరస్వామిని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత సోమవారం దర్శించుకున్నారు. టీటీడీ అధికారులు ఆలయం వద్ద హోంమంత్రికి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం రంగనా యకుల మండపంలో వేద పండితులు ఆశీర్వదించారు. టీటీడీ అధికారులు శేషవస్త్రం కప్పి స్వామివారి తీర్థ ప్రసాదాలను హోం మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని శ్రీవారిని కోరుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందన్నారు.

**ఉపమాక ఆలయాభివృద్ధిపై చర్చ**

శ్రీవారి దర్శనం అనంతరం హోంమంత్రి వంగలపూడి అనిత.. టీటీడీ ఈవో శ్యామలరావుతో సమావేశమయ్యారు. పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో కొలువై ఉన్న శ్రీకల్కి వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధిపై హోంమంత్రి చర్చించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో 2015, నవంబర్ 18న టీటీడీలో భాగస్వామ్యమైన ఈ ఆలయానికి సంబంధించి స్వామివారి గర్భగుడి, మూలవిరాట్‌ను పునరుద్ధరించాలని కోరారు. ప్రాచీన పుణ్యక్షేత్రమే కాకుండా దశావతారాలలో చివరిదశైన శ్రీకల్కి వేంకటేశ్వరస్వామిగా దర్శనమిచ్చే ఆలయాలలో ఇదే ఏకైక క్షేత్రమని హోంమంత్రి ఆలయ చరిత్రను, ప్రాశస్త్యాన్ని వివరించారు. 2014 ఆగస్టు 9వ తేదీన నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వెంకటేశ్వర స్వామి క్షేత్ర దర్శనానంతరం ఆలయ సమస్యలు తెలుసుకుని అభివృద్ధి చేపట్టగా మిగిలిపోయిన పనులను కూడా సత్వరమే పూర్తిచేయాలని ఆమె కోరారు. ముఖమండపం, ఆస్థాన మండపం, రాజగోపురం, నడకదారి, మెట్ల నిర్మాణం వంటి అభివృద్ధి పనులు చేపట్టాలని వినతి పత్రం సమర్పించారు. అలాగే గరుడాద్రి పర్వతంగా పిలిచే కొండ కింద భాగంలోని నారద మహాముని చేతులమీదుగా ప్రతిష్ఠించిన వేణుగోపాల స్వామి ఆలయంలో కొత్తగా మూడు రాజగోపురాలను ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల సౌకర్యార్థం పార్కింగ్ షెడ్లు, కళ్యాణమండపం, రోడ్ల విస్తరణ, అన్నదాన భవనం, గోశాల నిర్వహణ, గోవుల పోషణ, పుష్కరిణిగా భావించే బంధుర సరస్సు, డార్మెటరీ, విశ్రాంతి గదులు, మంచినీటి వసతి, కేశఖండనశాల, పోటు నిర్మాణాలు చేపట్టి శ్రీవారి పారాయణదారులను నియమించి శ్రీకల్కి వేంకటేశుని పురాతన ఆలయానికి పున: వైభవం తీసుకురావాలని కోరారు.



# సహజ సేద్యమే.. గేమ్‌ఛేంజర్!



- రానున్న రోజులన్నీ ప్రకృతి వ్యవసాయానిదే
- రైతులకు ఇప్పటినుంచే అవగాహన కల్పించండి
- టెక్నాలజీతో సాగు ఖర్చులకు చెక్ పెట్టాలి
- అగ్రి డీప్ టెక్‌లో దేశానికి ఏపీ దిక్సూచి
- డ్రోన్ కల్చర్‌తో అగ్రికల్చర్‌లో అద్భుత ఫలితాలు
- వ్యవసాయ సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు
- రబీనుంచి రైతులకు పాత పద్ధతిలోనే భీమా
- రాష్ట్రంలో సాగు తీరుపై సీఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి (చైతన్య రథం): రైతును నిలబెట్టి, సాగును మరింత ప్రోత్సహించేందుకు అవసరమైనన్ని నూతన విధానాలను అమలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖకు సీఎం చంద్రబాబు సూచించారు. నేటి ఆధునిక యుగంలో సాంకేతికతను వినియోగించి రైతులకు సాగు ఖర్చులు గణనీయంగా తగ్గించవచ్చని అభిప్రాయపడ్డారు. నాడు ఐటీ ఎలాగైతే గేంఛేంజర్ అయ్యిందో... రానున్న రోజుల్లో ప్రకృతి వ్యవసాయం అలాంటి గేంఛేంజర్ కానుందని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ప్రకృతి సేద్యంలో ఏపీ పయనీర్‌గా నిలవాలని.... దీనికి టెక్నాలజీని జోడించడం ద్వారా అనూహ్య, అద్భుత ఫలితాలు సాధించవచ్చని సీఎం అన్నారు. ప్రకృతి సేద్యం- అగ్రి డీప్‌టెక్ విధానంతో దేశానికి ఏపీ వ్యవసాయ రంగంలో దిక్సూచి అయ్యేలా చేయాలని... అందుకు అవసరమైన ప్రణాళికలను అమలు చేయాలని సీఎం ఆదేశించారు. ఖర్చులు గణనీయంగా పెరిగి రైతులకు సాగుభారంగా మారిన పరిస్థితుల్లో టెక్నాలజీ ద్వారా ఖర్చులు నియంత్రించాలన్నారు. పంటల సాగులో డ్రోన్ల వాడకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో పంటల సాగుకు 40 వేల డ్రోన్లు అవసరమని అధికారులు వివరించారు. సాగులో డ్రోన్లకు కేంద్ర ప్రభుత్వం రూ.8 లక్షల వరకు సబ్సిడీ ఇస్తుందని.... తక్కువ వడ్డీతో రుణ సదుపాయం కల్పిస్తుందని...ఈ పథకాన్ని వినియోగించుకోవాలని సీఎం సూచించారు. డ్వాక్రా సంఘాల్లోని మహిళలకు డ్రోన్‌లపై శిక్షణనిచ్చి డ్రోన్ పైలెట్లుగా తీర్చిదిద్దితే.. ఇదొక కుటీర పరిశ్రమ అవుతుందన్నారు. గతంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రకృతి సేద్యాన్ని గత ప్రభుత్వం పక్కన పెట్టిందని తెలిపిన అధికారులు.. ప్రకృతి సేద్యంతో సాగయ్యే పంటలు సాధారణ పంటలకంటే ఎక్కువగా వరదలు, విపత్తులను తట్టుకుంటున్నట్టు పరిశీలనలో తేలిందని వివరించారు.

రెండు నెలల క్రితం వచ్చిన భారీ వర్షాలు, వరదల సమయంలో చేసిన స్టడీలో ఈ విషయాలు వెలుగు చూశాయన్నారు. ఒకే ప్రాంతంలో పక్కపక్కనే ప్రకృతి సాగు, సాధారణ సాగు చేసిన ఒకే రకమైన పంటలు.... వరదలకు దెబ్బతిన్న శాతాన్ని పరిశీలించి తాము ఈ అంశంపై నివేదిక సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. వరదల కారణంగా కెమికల్ ఫార్మింగ్ జరిగే పంటలు 100 శాతం దెబ్బతింటే.... ఆ పక్కనే ఉన్న ప్రకృతి వ్యవసాయం కింద సాగయ్యే పంట 10 శాతం మాత్రమే దెబ్బతిన్నట్టు గుర్తించామన్నారు. ఇది కీలకమైన అంశమని... రైతులను ప్రకృతి సాగు వైపు తీసుకువెళ్లడానికి ఈ సమాచారం ఎంతో ఉపయోగపడుతుందని సీఎం అన్నారు. ఇలాంటి సమాచారాన్ని ప్రజల వద్దకు చేర్చి వారిని ప్రకృతి సేద్యం లాభాల గురించి తెలుసుకునేలా చేయాలని సూచించారు. అంతకుముందు అధికారులు పంట ఉత్పత్తుల పెంపు, సాగు విస్తీర్ణం పెంపు, భూసార పరీక్షలు వంటి అంశాల్లో తీసుకున్న చర్యలను సీఎంకు వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా భూసార పరీక్షలు చేసి రైతులకు అవసరమైన పోషకాలు అందించే పరిస్థితి రావాలని సీఎం అన్నారు. జూలై నెలలో జరిగిన పంటనష్టానికి సంబంధించి రూ.37 కోట్లు రైతులకు పరిహారం కింద చెల్లించాల్సి ఉందని అధికారులు చెప్పగా... నిధుల విడుదలకు సీఎం అంగీకరించారు. సెప్టెంబర్‌లో వచ్చిన వరదలతో రైతుల పంటనష్టానికి గాను రూ.319 కోట్లు నెలరోజుల వ్యవధిలోనే చెల్లించినట్లు అధికారులు తెలిపారు. క్యాబినెట్ సబ్ కమిటీ సూచనల ప్రకారం రబీనుంచి పాత పద్ధతిలో క్రాప్ ఇన్సూరెన్స్ అందుబాటులోకి తెస్తున్నట్లు అధికారులు తెలిపారు. సమీక్షలో మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు పాల్గొన్నారు.

## దీపం-2 సిలెండర్ల బుకింగ్‌కు భారీ స్పందన

### అదే స్థాయిలో డెలివరీ చేస్తున్న ప్రభుత్వం




అమరావతి (చైతన్యరథం): దీపం-2 పథకం కింద మహిళల జీవితాల్లో వెలుగులు నింపేలా కూటమి ప్రభుత్వం చేపట్టిన ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీకి భారీ స్పందన లభిస్తోంది. దీపావళి కానుకగా లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించే కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టగా.. సోమవారం మొత్తం 16,82,646 సిలిండర్లు బుకింగ్ చేసుకోగా 6,46,350 సిలిండర్లు డెలివరీ చేశారు. ఇప్పటివరకు సిలిండర్స్ బుక్ చేసుకున్న లబ్ధిదారులకు రూ.38.07 కోట్ల సబ్సిడీ అందించాల్సి ఉండగా.. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ.16.97 కోట్ల సబ్సిడీ లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసింది. సోమవారం ఒక్కరోజే దీపం-2 పథకం కింద 64,980 గ్యాస్ సిలిండర్లు బుక్ కాగా.. 17,313 సిలిండర్లు డెలివరీ చేశారు. ఆదివారం ఒక్కరోజే 6,29,037 సిలిండర్లు డెలివరీ చేశారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల నిమిత్తం ఏర్పాటు చేసిన 1967 టోల్ ఫ్రీ నంబర్ కు ఇప్పటివరకు 3660 కాల్స్ రాగా వాటికి పరిష్కారం చూపించారు.

## సీఎం దృష్టికి యురేనియం ఆందోళనలు

### - కర్నూలు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నిమ్మల



కర్నూలు (చైతన్యరథం): కర్నూలు జిల్లా దేవనకొండ మండలం కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్ట్‌లో యురేనియం తవ్వకాలపై కొనసాగుతున్న ఆందోళనలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. కర్నూలులో సోమవారం ఏర్పాటు చేసిన కూటమి నేతల సమావేశంలో మంత్రి టీజీ భరత్‌తో కలిసి పాల్గొన్న నిమ్మల మాట్లాడుతూ త్వరలో జరగనున్న సాగునీటి సంఘాల ఎన్నికల్లో విజయం సాధించేందుకు కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. హంద్రీనీవా సుజల స్రవంతి (హెచ్‌ఎన్ఎస్ఎస్) కాల్వను విస్తరించనున్నామని, జిల్లాలోని వేదవతి, గుండ్రేవుల, ఆర్డీఎస్ కుడికాల్వ పనులను పూర్తి చేయటంపై దృష్టి సారిస్తామన్నారు. కర్నూలు నుంచి రాజధానికి నేరుగా రైళ్లు లేకపోవటం బాధాకరమన్నారు. జిల్లాలో వలసలు అధికంగా ఉన్నాయని, విద్యార్థుల చదువులు దెబ్బతినకుండా సీజనల్ హాస్టళ్ల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఉల్లి, టమాట రైతులను ఆదుకుంటామన్నారు. అనంతరం మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ కర్నూలుకు పరిశ్రమలు తీసుకొస్తామన్నారు. తద్వారా ఉపాధి, ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. మరో 20 ఏళ్లు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.

అంతకు ముందు కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమీక్షా మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, పాణ్యం, ఎమ్మిగనూరు, పత్తికొండ, కోడుమూరు, ఆదోని, ఆలూరు ఎమ్మెల్యేలు గౌరు చరిత, జయనాగేశ్వర రెడ్డి, కె.ఈ.శ్యామ్ బాబు, బొగ్గుల దస్తగిరి, పార్థసారథి, విరూపాక్షి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ బిందు మాధవ్, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, టూరిజం డైరెక్టర్ ముంతాజ్, విజయ డైరీ చైర్మన్ ఎస్వీ జగన్ మోహన్ రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అనంతరం కర్నూలు ఉల్లి మార్కెట్ యార్డ్‌ను పరిశీలిస్తున్న మంత్రులు నిమ్మల రామానాయుడు, టి.జి.భరత్ పరిశీలించారు. ఉల్లి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# కష్టాలు తీర్చి కన్నీరు తుడుస్తూ.. ఆపన్నులకు అండగా మంత్రి లోకేష్

- సమస్యల పరిష్కారమే ఏకైక అజెండాగా సాగుతున్న ప్రజాదర్బార్
- కూటమి ప్రభుత్వంలో ఇప్పటివరకు 45 ప్రజాదర్బార్‌ల నిర్వహణ
- ప్రజల నుంచి 4,753 విజ్ఞప్తులు స్వీకరించిన మంత్రి లోకేష్
- 2,219 సమస్యలకు పరిష్కారం చూపిన ప్రజాదర్బార్
- విన్నపాల్లో సగానికి పైగా రెవెన్యూ, హెూంశాఖకు సంబంధించిన సమస్యలే
- విజ్ఞప్తుల త్వరితగతిన పరిష్కారానికి చొరవ తీసుకుంటున్న మంత్రి



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా, అనుకోని ఆపద ఎదురైనా మొదటగా గుర్తుకువచ్చేది విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో చేపడుతున్న ప్రజాదర్బార్. ఇక్కడకు వస్తే చాలు.. తమ సమస్యలకు, కన్నీళ్లకు పరిష్కారం లభించినట్లేనని ప్రజలు విశ్వసిస్తున్నారు. మంత్రి లోకేష్‌కు తమ గోడు వినిపిస్తే.. ఆలకించి అండగా నిలుస్తారని గట్టిగా నమ్ముతున్నారు. దీంతో ప్రజా సమస్యల పరిష్కారమే ఏకైక అజెండాగా సాగుతున్న ప్రజాదర్బార్‌కు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. మొదట మంగళగిరి ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్ ఏర్పాటుచేయగా.. క్రమంగా రాష్ట్రవ్యాప్తంగా బాధితులు తరలివచ్చి తమ సమస్యలను చెప్పుకుంటున్నారు.

### ఇప్పటివరకు 2,219 సమస్యలకు పరిష్కారం

ప్రజాదర్బార్ ద్వారా ఇప్పటివరకు 4,753 విజ్ఞప్తులు స్వీకరించారు. 2,219 సమస్యలకు మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్ పరిష్కారం చూపింది. విజ్ఞప్తుల్లో సగానికి పైగా భూవివాదాలు, హెూంశాఖకు సంబంధించిన సమస్యలే ఉన్నాయి. తర్వాత మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పాఠశాల విద్య, ఇళ్ల నిర్మాణం, పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించిన విజ్ఞప్తులు ఉన్నాయి. వీటితో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలంటూ అదనంగా 863 మంది ప్రజాదర్బార్ ద్వారా విన్నవించారు. ఆయా విన్నపాల్లో మొదటి విడతగా 350 మందికి ఉద్యోగాలు కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. త్వరలోనే వీరికి నియామక పత్రాలు అందించనున్నారు.

### ప్రజాదర్బార్ ద్వారా పరిష్కరించిన సమస్యలు

ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ మంజూరుచేయకపోవడంతో చనిపోయిన తన భర్త పేరుపై ఉన్న 12.98 ఎకరాల వ్యవసాయ భూమిని తమ కుటుంబ సభ్యులతో కలిసి పార్టిషన్ రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అడ్డంకులు ఏర్పడుతున్నాయని, సమస్యను పరిష్కరించాలని పొన్నూరుకు చెందిన మాదభూషి సరోజిని విజ్ఞప్తి చేశారు. తన నలుగురి సంతానంలో ఒక కుమారుడు సహకరించనందున ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ మంజూరుకు తహశీల్దార్ నిరాకరించారని తన విజ్ఞప్తిలో పేర్కొన్నారు. సదరు సమస్యపై ప్రజాదర్బార్ యంత్రాంగం మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌తో విచారణ చేయించారు. అర్జీదారునితో ఫోన్‌లో సంప్రదించి కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం కోసం సచివాలయంలో దరఖాస్తు చేయించారు. దీంతో సమస్య పరిష్కారమైంది.

నెల్లూరు జిల్లా సైదాపురం మండలం ఇస్కపల్లి గ్రామానికి చెందిన పొదర్తి రామానాయుడు ప్రజాదర్బార్‌లో మంత్రి నారా లోకేష్ ను కలిసి తన సమస్యను విన్నవించారు. గ్రామంలో తన 4.95 ఎకరాల భూమిని సర్వేచేసి హద్దు రాళ్లు వేయాల్సిందిగా అధికారులను కోరారు. ఆ విధంగానే సర్వేచేసి హద్దురాళ్లు వేశారు. అయితే తన పొలం పక్కనే ఉన్న గుమ్మడి రామచంద్రయ్య సర్వేరాళ్లను పెకలించి భూమిని ఆక్రమించుకున్నారు. దీనిపై ఎమ్మార్వోకు ఫిర్యాదు చేయగా హద్దురాళ్లు వేయుటం వరకే తమ బాధ్యయుత అని, పెరికేస్తే తమకు సంబంధం లేదని, పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలని చెప్పారని రామానాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్‌కు వెళితే ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఆక్రమణకు గురైన తన భూమిని తిరిగి ఇప్పించి, న్యాయం చేయాలని మంత్రిని కోరారు. సదరు అర్జీని పరిశీలించిన మంత్రి లోకేష్ రెవెన్యూ అధికారులకు పంపించారు. వారు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి భూమికి హద్దులు ఏర్పాటుచేసి, సదరు భూమిని అర్జీదారునికి అప్పగించారు. దీంతో సమస్యకు పరిష్కారం లభించింది.

పల్నాడు జిల్లా సత్తెనపల్లికి చెందిన గుజ్జర్లపూడి ఉషా కుమారి ప్రజాదర్బార్‌లో మంత్రి నారా లోకేష్‌ను కలిసి తమ సమస్యను విన్నవించారు. తాము ఎస్సీ(హిందూ) సామాజికవర్గం అయితే .. గత వైసీపీ ప్రభుత్వంలో ఓసీగా నమోదుచేసి ప్రభుత్వ పథకాలు అందకుండా చేశారని ఫిర్యాదు చేశారు. ఎన్నిసార్లు దరఖాస్తు చేసినా ఫలితం లేదని వాపోయారు. తనకు ఎస్సీ కుల ధృవీకరణ పత్రం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సదరు అర్జీని సత్తెనపల్లి పదో వార్డు రెవెన్యూ సెక్రటరీతో విచారణ జరిపించారు. గుజ్జర్లపూడి ఉషాకుమారి కుటుంబం 2021లో విజయవాడలో నివసించేవారు. అనంతరం సత్తెనపల్లికి మారగా.. హౌస్ మ్యాపింగ్‌లో వీరి ఆధార్ కార్డుపై హిందూ(ఓసీ)గా నమోదు చేశారని గుర్తించారు. అర్జీదారురాలితో మళ్లీ దరఖాస్తు చేయించి, సదరు అర్జీదారురాలి హౌస్ మ్యాపింగ్ లో కులాన్ని మార్చారు. రీ ఇష్యూ క్యాస్ట్ సర్టిఫికెట్ ఆప్షన్ ద్వారా అర్జీదారురాలికి ఆధార్ కార్డును అనుసరించి ఎస్సీ(హిందూ) కుల ధృవీకరణ పత్రాన్ని మంజూరు చేశారు. దీంతో సమస్య పరిష్కారమైంది.

### బారికేడ్లు, పరదాలు లేవు

గత వైసీపీ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ సమస్యలతో సతమతమైన వారి గోడు ఆలకించిన వారు లేరు. ఐదేళ్ల పాటు సమస్యలు పరిష్కారం కాక సామాన్యులు అనేక ఇబ్బందులు పడ్డారు. కష్టాలు చెప్పుకుందామని తాడేపల్లి ప్యాలెస్ కు చేరుకున్న బాధితులను నిర్దాక్షిణ్యంగా బయటకు గెంటివేసిన పరిస్థితి. గేటు కూడా తాకనివ్వలేదు. ఐదేళ్లలో ఏనాడూ ప్రజలను తాడేపల్లి ప్యాలెస్‌లోకి రానివ్వలేదు. దాదాపు ఒకటిన్నర కిలోమీటర్ల రోడ్డును బ్లాక్ చేశారు. బారికేడ్లు, పరదాలతో ప్రజలను నిలువరించారు. దీంతో ప్రజాగ్రహానికి గురై వైసీపీ భారీ ఓటమిని చవిచూసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు స్వేచ్ఛ లభించింది. ఐదేళ్లలో తాము పడిన బాధలు చెప్పుకునేందుకు ఉండవల్లిలోని మంత్రి నారా లోకేష్ నివాసానికి ఉదయం నుంచే బారులు తీరుతున్నారు. వారిపట్ల ఎలాంటి ఆంక్షలు, సెక్యూరిటీ నిబంధనలు లేవు.

### ప్రజలను స్వయంగా కలుసుకుని విజ్ఞప్తుల స్వీకరణ

తుఫాన్లను సైతం లెక్కచేయకుండా సమస్యల పరిష్కారం కోసం బాధితులు ప్రజాదర్బార్‌కు తరలివస్తున్నారు. ప్రజల కోసం తమ ఇంటి ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని మంత్రి నారా లోకేష్ నిలబెట్టుకున్నారు. మంగళగిరి ప్రజలే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా వివిధ నియోజకవర్గాల నుంచి ఉండవల్లి నివాసానికి చేరుకుంటున్న ప్రజలను స్వయంగా కలుసుకుని.. వారిని ఆప్యాయంగా పలకరిస్తూ మంత్రి నారా లోకేష్ వినతులు స్వీకరిస్తున్నారు. పలు సమస్యలపై అప్పటికప్పుడే సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తున్నారు. ప్రజాదర్బార్‌కు ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు అందుబాటులో ఉంటూ ప్రజలకు అండగా నిలుస్తున్నారు. ఉండవల్లి నివాసంలోనే కాకుండా జిల్లాల పర్యటనలోనూ ప్రజాదర్బార్ నిర్వహించి అక్కడి ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు.

### సమస్యల పరిష్కారానికి ప్రత్యేక యంత్రాంగం

ప్రజాదర్బార్‌కు వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సమస్యల పరిష్కారానికి మంత్రి నారా లోకేష్ ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటుచేశారు. ప్రజా విజ్ఞప్తులను శాఖల వారీగా విభజించి ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నారు. ప్రజాదర్బార్ సిబ్బందితో ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహిస్తున్నారు. వివిధ శాఖల వారీగా వచ్చిన సమస్యల్లో ఎన్ని పరిష్కారం చేయగలిగాం అని వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. స్వయంగా తానే మంత్రులతో మాట్లాడి సంబంధిత శాఖల సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని కోరుతున్నారు. ప్రతి కేబినెట్ సమావేశంలో అప్పటివరకు తాను స్వీకరించిన విజ్ఞప్తులను మంత్రులకు అందజేస్తున్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు సిబ్బంది సంబంధిత శాఖలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు.

# టెట్ ఫలితాలు విడుదల

- అర్హత సాధించిన వారికి మంత్రి లోకేష్ శుభాకాంక్షలు
- యువత, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని స్పష్టీకరణ

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో యువత, నిరుద్యోగులకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోందని రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది జూలైలో నిర్వహించిన టెట్ -2024 ఫలితాలను సోమవారం విడుదల చేశామన్నారు. ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 3,68,661 మంది హాజరుకాగా, అందులో 1,87,256 (50.79 శాతం) మంది అర్హత సాధించారని తెలిపారు. ఫలితాలను (https://cse.ap.gov.in) ద్వారా తెలుసుకోవచ్చునన్నారు. నిరుద్యోగ టీచర్లకు ఇచ్చిన మాట ప్రకారం త్వరలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని చెప్పారు. టెట్‌లో అర్హత సాధించిన వారందరికీ మంత్రి లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ ఏడాది అక్టోబర్ 3 నుంచి 21 వరకు టెట్ నిర్వహించారు. నిజానికి ఈ నెల 2నే ఫలితాలు విడుదల కావాల్సి ఉండగా తుది కీ వెల్లడిలో ఆలస్యం కారణంగా సోమవారం విడుదల చేశారు. టెట్‌కు మొత్తం 4,27,300 మంది దరఖాస్తు చేసుకోగా 3,68,661 మంది పరీక్ష రాశారు.

| Sl. No | Paper | Subject/All media | Appeared | Qualified | Percentage |
|---|---|---|---|---|---|
| 1 | Paper-I(A) | SGT TELUGU & MINOR MEDIA | 160017 | 104785 | 65.48 |
| 2 | Paper-I(B) | SGT Special Schools | 2173 | 767 | 35.3 |
| 3 | Paper-II(A) | SA Languages | 55781 | 22080 | 39.58 |
| 4 | Paper-II(A) | School Assistants (Maths & Science) - all media | 88290 | 33525 | 37.97 |
| 5 | Paper-II(A) | SA Social - all media | 60442 | 24472 | 40.49 |
| 6 | Paper-II(B) | SA Special Schools | 1958 | 1627 | 83.09 |
| | TOTAL | | 368661 | 187256 | 50.79 |

58,639 మంది పరీక్షలకు గైర్హాజరయ్యారు. త్వరలోనే 16,347 పోస్టులతో మెగాడీఎస్సీ నోటిఫికేషన్‌ను సర్కార్ జారీ చేయనున్న నేపథ్యంలో టెట్ ఫలితాలపై అభ్యర్థుల్లో ఆసక్తి పెరిగింది. టెట్‌లో అర్హత సాధించినవారికి డీఎస్సీలో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది.

కాగా అభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉంటే కింద తెలిపిన ఏపీ టెట్ హెల్ప్ డెస్క్ నంబర్లకు ఉదయం 11.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల మధ్యలో ఫోన్ చేసి వారి నివృత్తి చేసుకోవచ్చని అధికారులు తెలిపారు.

9398810958, 7995649286, 6281704160, 7995789286, 8121947387, 9505619127, 8125046997, 9963069286, 9398822554, 9398822618

# ఇప్పటికీ పీడిస్తున్న గత ప్రభుత్వ పాపాలు

- ఐదేళ్లలో వ్యవస్థల విధ్వంసం, అరాచకశక్తులకు అందలం
- పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేసి, ఇష్టానికి వాడుకున్నారు
- ఇప్పటికీ అదే అలసత్వం, అందుకే చిన్నారులు, మహిళలపై వరుస దారుణాలు
- క్రిమినల్‌కు కులం, మతం వర్తించవు
- నేరాల అదుపునకు పోలీసులు కఠినంగా వ్యవహరించాలి
- ఎన్నిసార్లు చెప్పినా మీనమేషాలు లెక్కిస్తున్నారు
- నేను హోం శాఖ తీసుకుంటే పరిస్థితి వేరేగా ఉంటుంది
- కూటమి ఐక్యతను వ్యక్తులు దెబ్బ తీయలేరు
- పిఠాపురం అభివృద్ధికి 'పాడా' ఏర్పాటు
- ఉచిత ఇసుక ప్రజల హక్కు.. క్షేత్రస్థాయిలో జులుం చేసేవారిపై తిరగబడండి
- గొల్లప్రోలు సభలో డిప్యూటీ సీఎం పవన్ ఉద్ఘాటన

పిఠాపురం (చైతన్యరథం): గత ఐదేళ్లలో ప్రభుత్వం పనిచేయలేదని.. పోలీసు సహా అన్ని వ్యవస్థలను విధ్వంసం చేసిందని, ఈ పరిణామాల ఫలితాలను ఇప్పుడు చూస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళలు, చిన్నారులపై జరుగుతున్న వరుస అఘాయిత్యాలన్నీ గత ప్రభుత్వ వైఫల్యాల వారసత్వంలో భాగమే అన్నారు. మూడు నెలల చిన్నారిని చిదిమేసే క్రూరులు... ఐదేళ్ల బిడ్డపై అత్యాచారానికి పాల్పడే దుర్మార్గులు... దొంగతనానికి వెళ్లి ఇంట్లోని వారిపై సామూహిక అత్యాచారానికి పాల్పడి ప్రాణాలు తీసే నీచులు... ఇలాంటి దారుణాలకు గత ప్రభుత్వం మిగిల్చిన పాపాలే కారణమని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వంలో ఈ అరాచక శక్తులను అప్పటి పాలకులే పెంచి పోషించారని స్పష్టం చేశారు.

అరాచకవాదులు ఓ మాజీ ముఖ్యమంత్రి భార్యను అనరాని మాటలు అన్నా అప్పటి ప్రభుత్వం నుంచి చర్యల్లేవ్... ఓ పార్టీకి అధ్యక్షుడిగా, ప్రజాదరణ ఉన్న వ్యక్తిగా నా ఇంట్లోని వాళ్లను రేప్ చేస్తామని బాహాటంగా అసాంఘిక శక్తులు ప్రకటించినా అప్పట్లో కేసుల్లేవ్. దీంతో రౌడీల్లో, అరాచక, అసాంఘిక శక్తుల్లో బరితెగింపు ఎక్కువయిందన్నారు. ఆ తెగింపు తారస్థాయికి వెళ్లి, అవే అరాచకశక్తులు నేడు అఘాయిత్యాలను కొనసాగిస్తున్నారని విమర్శించారు. సీఎంను చంపేస్తానని బెదిరించిన వ్యక్తిని పోలీసులు ఎందుకు వదిలేస్తున్నారని ప్రశ్నించారు. ఇళ్లలోకి వెళ్లి మహిళపై అత్యాచారం చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని నిలదీశారు.

సోమవారం పిఠాపురం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు పవన్ కళ్యాణ్ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా గొల్లప్రోలులో జరిగిన సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ గత పాలకులు వ్యవస్థలను నాశనం చేశారని మండిపడ్డారు. దీంతో అవి పని చేయడం మానేశాయి. పోలీసులు రాజ్యాంగబద్ధంగా విధులు నిర్వర్తిస్తామని ప్రమాణం చేసి విధుల్లోకి వస్తారు. అలాంటిది పోలీసులు గత ప్రభుత్వంలో ప్రజల కోసం పనిచేయడం మానేశారు. దీంతో అసాంఘిక శక్తుల్లో భయం పోయింది. వారు రెచ్చిపోయి మరీ అఘాయిత్యాలకు తెగబడ్డారు. వారి వారసత్వ జాడలే ఇప్పుడు మళ్లీ రాష్ట్రంలో కనిపిస్తున్నాయని ధ్వజమెత్తారు.

### మీనమేషాలు లెక్కించవద్దు

పోలీసు వ్యవస్థ బలం చాలా పెద్దది. కిందిస్థాయి నుంచి పైస్థాయి అధికారుల వరకు గత ప్రభుత్వంలో చూపిన నిర్లిప్తత వీడి పని చేయాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో జరుగుతున్న అఘాయిత్యాల మీద గట్టిగా చర్యలు తీసుకోవాలి. పోలీసులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నేను పూర్తి స్వేచ్ఛను ఇచ్చాము. అయినా ఫలితాలు రావడం లేదు. పోలీసు శాఖ గత ప్రభుత్వ విధానాలు వీడి పనిచేయాలి. మీనమేషాలు లెక్కించడం మానుకోండి. రాష్ట్రం అభివృద్ధికి, ప్రజల సుఖసంతోషాలకు శాంతిభద్రతలు బలంగా ఉండటం ప్రధానం. దాన్ని కాపాడే బాధ్యత కలిగిన పోలీసులు సమర్థవంతంగా పని చేయాలి. మాకు సహనం ఎంత ఉందో తెగింపు కూడా అంతే ఉంది. రాష్ట్రంలో పూర్తిస్థాయిలో లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చేసేలా పోలీసులు నిజాయతీగా, నిబద్ధతతో పనిచేయాలని పవన్ అన్నారు.

### వైసీపీ నేతల తీరు మారలేదు

రాష్ట్రంలో మహిళలపై నేరాలు ఎందుకు పెరిగాయి అన్న దానిపై పోలీసులు శాస్త్రీయ పరిశీలన జరిపి ముందుకు వెళ్లాలి. బూతులు తిట్టినా, రేప్ చేస్తామని చెప్పినా గత ప్రభుత్వంలో అది భావ ప్రకటన, వాక్ స్వాతంత్రపు హక్కు అని వైసీపీ పెద్దలు నిర్వచనం ఇచ్చారు. దీంతో ప్రతి ఒక్కరూ బూతులు తిట్టడం, బెదిరింపులకు పాల్పడటం, రేప్ చేస్తామని బహిరంగంగా చెప్పడం ఫ్యాషన్ అయిపోయింది. గత ప్రభుత్వంలో 30 వేల మంది ఆడబిడ్డలు అదృశ్యం అయ్యారని నేను గొంతు ఎత్తితే కనీస సమీక్ష చేయలేదు. రాజకీయాలకు సంబంధం లేని వ్యక్తులపై అసభ్యంగా మాట్లాడే ధోరణిని ఇప్పటికీ వైసీపీ నాయకులు, వారి మద్దతుదారులు మానుకోవడం లేదు. అదే నేర స్వభావాన్ని సమాజంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తున్నారు. ఇష్టానుసారం మాట్లాడటం, సాంకేతికత సహాయంతో మహిళలను అవమానించడం



వంటి పద్ధతులు వైసీపీ నాయకులు ఇంకా మానుకోలేదు. ఇకపై దీన్ని సహించేది లేదని పవన్ స్పష్టం చేశారు.

### సంయమనంతో ఉన్నాము

అధికారంలో ఉన్నాం కాబట్టే సంయమనంతో ఉన్నాం. చేతగాక కాదు. వైసీపీకి తగిన బుద్ధి చెప్పలేక కాదు. ఇదే వేదిక నుంచి పోలీసు వ్యవస్థకు, అధికారులకు చెబుతున్నా. శాంతిభద్రతలను కాపాడేందుకు కంకణబద్ధులై పనిచేయండి. పార్టీలు, కులం, మతం, ప్రాంతం అనేది చూడకండి. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారెవరైనా కఠినంగా వ్యవహరించండి. నా బంధువు అయినా నేరం చేస్తే శిక్షార్హుడే. తప్పులు చేసిన వారిని నా బంధువు, నా రక్తమని ఎవరైనా చెబితే మడత పెట్టి కొట్టండి. నేను ఎవరినీ వెనకేసుకొని రావడం లేదు. కులం, మతం అనేవి నేరాలు విషయంలో వర్తించవు. రాష్ట్ర హోం మంత్రి అనితకి కూడా ఒకటే చెబుతున్నా. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో మీరు మరింత కఠినంగా, నిర్దయగా వ్యవహరించాలి. నేను కనుక హోంమంత్రిత్వశాఖ తీసుకుంటే పరిస్థితులు మరోలా ఉంటాయి. నేను కలలో కూడా కోరుకునేదొక్కటే... అందరూ బాగుండాలి. రాష్ట్రం క్షేమంగా ఉండాలని కోరుకుంటాను. నేను మొదటి నుంచి చెబుతున్నట్లుగా మాది ప్రతీకార ప్రభుత్వం కాదు... అలాగే చేతగాని ప్రభుత్వం కూడా కాదు. ఇక అధికారులు చెప్పినవన్నీ వినడం అయిపోయింది.. ఇక చేతలే మిగిలాయని పవన్ గట్టిగా చెప్పారు.

### యోగి ఆదిత్యనాథ్ ట్రీట్మెంట్ ఉండాలి

నేరగాళ్లను ప్రోత్సహించిన వారికి, నేరగాళ్లకు ఉత్తరప్రదేశ్ లోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వ తరహా ట్రీట్ మెంట్ అవసరం. నేరస్థుల పట్ల కఠినంగా వ్యవహరిస్తే తప్ప.. సమాజంలో మార్పు రాదు. పోలీసులకు మరోసారి చెబుతున్నాను... ప్రజల్లోకి వెళ్తున్న మమ్మల్ని వారు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో డీజీపీ, ఇంటెలిజెన్స్ డీజీ కూడా పూర్తిస్థాయి దృష్టి నిలపాలని పవన్ సూచించారు.

### అధికారం ఓ బాధ్యత

గత 4 నెలల్లో ఒక్కసారి అయినా ఎన్డీయే ఎమ్మెల్యేలు వసతిగృహాలకు వెళ్లారా..అక్కడ విద్యార్థుల సమస్యలు విన్నారా..అధికారం వచ్చింది కేవలం విలాసం కోసం కాదు. ప్రజలు కోటి ఆశలతో, వారి కష్టాలు తీరుతాయన్న నమ్మకంతోనే అధికారం ఇచ్చారు. దాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. జనసేన నాయకులు, వీర మహిళలు కూడా క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని పవన్ అన్నారు.

### ఇసుక మీ హక్కు తీసుకెళ్లండి

ముఖ్యమంత్రి చంద్రబాబు క్యాబినెట్ సమావేశాల్లో ఉచిత ఇసుక మీద పదేపదే మంత్రులను హెచ్చరిస్తున్నారు. అలాగే పార్టీ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలకు కూడా ఉచిత ఇసుక విషయంలో కలగజేసుకోవద్దని చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి మారడం లేదు. ఉచిత ఇసుక అనేది ప్రజల హక్కు. నేను కానీ, చంద్రబాబు కానీ మీ ఇంటికి వచ్చి ఉచిత ఇసుక అందించలేం కానీ.. మీ నిర్మాణ అవసరాలకు ప్రజలు ఎవరైనా సమీపంలోని రీచ్‌కు వెళ్లి వాహనాలపై ఇసుకను పూర్తి ఉచితంగా తీసుకెళ్లవచ్చు. అయితే క్షేత్రస్థాయిలో కొందరు జులుం చెలాయిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై ప్రజల్లో చైతన్యం రావాలి. అంతా ఏకమై ఎదిరించాలి. ఉచిత ఇసుక అనేది ప్రభుత్వం కల్పించిన హక్కు. ఇది నల్లబజారుకు తరలిపోకుండా ప్రజల అవసరాలకు ఉపయోగపడాలి. ప్రజలకు పోలీసులు, జిల్లా రెవెన్యూ యంత్రాంగం తగిన విధంగా సహకరించాలి తప్పితే ప్రజలను ఇబ్బంది పెట్టేలా మాత్రం పనిచేయొద్దని పవన్ హితవు పలికారు.

తీర ప్రాంతాల్లో కొన్ని ఫార్మా కంపెనీలు ముఖ్యంగా అరబిందో, దివీస్ వంటి అగ్రసంస్థలు యథేచ్ఛగా తమ వ్యర్థాలను సముద్రంలో కలిపేస్తున్నాయి. ఫార్మా రంగం అనేది దేశ అభివృద్ధిలో మూలం. అయితే శుద్ధి చేయకుండా పరిశ్రమల్లో వచ్చే వ్యర్థాలను సముద్రంలో కలిపేస్తుండటంతో మత్స్య సంపద నాశనం అవుతోంది. ఫలితంగా మత్స్యకారుల జీవన ప్రమాణాలు పడిపోతున్నాయి. దీనిపై పర్యావరణ శాఖ అధికారులు కూడా అన్ని అనుమతులు తీసుకున్నట్లు చెబుతున్నారు కానీ.. ఎక్కడో తప్పు జరుగుతోంది. దీనిపై మత్స్యకారులను, ఫార్మా కంపెనీలను కూర్చోబెట్టి తగిన విధంగా రెండు వైపులా న్యాయం జరిగేలా మాట్లాడాలని కోరుకుంటున్నారు. సమస్యకు పరిష్కారం దిశగా వెళ్లాలి తప్ప.. సమస్యను సంక్లిష్టం చేయకూడదన్నదే నా భావన. ప్రజలకు హాని కలిగించే చర్యలను మేం ఒప్పుకోం. మత్స్యకారులకు ఇబ్బంది కలిగితే స్పందిస్తామని పవన్ స్పష్టం చేశారు.

### కూటమి స్ఫూర్తిని ఎవరూ చెడగొట్టలేరు

రాష్ట్రంలో సుస్థిరమైన ప్రభుత్వం ఏర్పడింది. మూడు పార్టీల కూటమి కేవలం ఓ ఎన్నిక కోసం కాదు.. ఈ స్ఫూర్తి రాష్ట్ర ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు ఇచ్చేందుకు పనిచేస్తుంది. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కూటమి స్ఫూర్తి దెబ్బ తినదు. ఈ కూటమి బంధాన్ని ఒకరిద్దరు వ్యక్తులు చెడగొట్టలేరు. ఈ కూటమితో వ్యక్తిగతంగా ఆటలాడొద్దు. వైసీపీ నాయకులకు మరోసారి విన్నవిస్తున్నాను... పాలసీల ప్రకారం మాత్రమే మాట్లాడండి. మేం సమాధానం చెబుతాం. మా ఇష్టం.. మేం మారం... మేమింతే అంటే కనుక మేం కూడా మీ పద్ధతిలోకి మారాల్సి ఉంటుంది.. జాగ్రత్త అని పవన్ హెచ్చరించారు.

### పిఠాపురం అభివృద్ధికి పాడా..

పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ ప్రాంతం సమగ్ర అభివృద్ధి కోసం పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (పాడా) ఏర్పాటు చేస్తాం. పిఠాపురాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని.. అభివృద్ధిపై మాస్టర్ ప్లాన్ తయారవుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే అత్యంత అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా చేస్తానని చెప్పారు. ప్రధాన రహదారులతో గ్రామీణ రహదారుల అనుసంధానం చేస్తామన్నారు. రోడ్లపై చెత్త కనిపించకూడదన్నారు. పాఠశాల పిల్లలకు మైదానాలు బాగుండాలని.. తాగేందుకు పరిశుభ్రమైన నీరు ఉండాలని పవన్ అన్నారు.

ఈ సమావేశంలో కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి, ఎస్పీ విక్రాంత్ పాటిల్, మాజీ ఎమ్మెల్యే వర్మ, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త మర్రెడ్డి శ్రీనివాస్, బీజేపీ నియోజక వర్గం ఇంచార్జ్ బి.కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# వైసీపీ ఎమ్మెల్యే అండతో అక్రమ కేసులు



- పేద విద్యార్థుల చదువుకు వైసీపీ తిలోదకాలు
- భూమి సాగుచేసుకోన్వికుండా వైసీపీ నేతల బెదిరింపులు
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో పెద్దఎత్తున బాధితుల అర్జీలు
- వినతులు స్వీకరించిన మంత్రి కొండపల్లి, నేతలు



అమరావతి (చైతన్యరథం): గతంలో వైసీపీ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి అండతో న్యాయవాదిగా ఉన్న తనపై అక్రమ కేసులు పెట్టి ఆ పార్టీ నేతలు ఇబ్బంది పెట్టారని, పోలీసులు వారికి సహకరిస్తూ.. తననే బెదిరిస్తున్నారని కర్నూలు జిల్లా పెద్దకడబూరు మండలం మేకడోణ గ్రామానికి చెందిన అడ్వకేట్ డి. చంద్రయ్య.. టీడీపీ నేతలకు ఫిర్యాదు చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, మాజీ మంత్రి పీతల సుజాత, టీడీపీ వాణిజ్యవిభాగం అధ్యక్షుడు దూండి రాకేష్‌లు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అర్జీ ఇచ్చిన చంద్రయ్య.. తనపై పెట్టిన అక్రమకేసులను పరిశీలించి తొలగించేలా చూడాలని..అక్రమార్కులకు సహకరిస్తున్న పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

వైసీపీ నేతలు తన స్థలంలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతూ.. తమపై దాడులు చేస్తున్నారని, గొడవలకు దిగుతున్నారని.. వైసీపీ నేతల నుండి తమ స్థలాన్ని విడిపించి తల్లిదండ్రులు లేని తమకు న్యాయం చేయాలని విజయవాడకు చెందిన దాసరి కుమారి విజ్ఞప్తి చేశారు.

సుప్రీంకోర్టు తీర్పు ఉన్నా.. పేదల చదువులకు, వారి ఉన్నతికి ఉపయోగపడే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాన్ని గత ప్రభుత్వం రద్దు చేసి పేద విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేసిందని.. తిరిగి పథకాన్ని ప్రారంభించి పేద విద్యార్థుల చదువుకు ప్రభుత్వం సహకరించాలని దళిత హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చింతాడ జోగారావు..నేతలకు అర్జీ ఇచ్చి విన్నవించారు.

కడప జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గం ఖూదుగుంటపల్లి గ్రామానికి చెందిన మురళి బాబురావు విజ్ఞప్తి చేస్తూ.. తనకు తన పిత్రార్జితంగా వచ్చిన భూమిని సాగు చేసుకోనివ్వకుండా వైసీపీ నేతలు కొలవల సుబ్బరామిరెడ్డి, కొలవల సుబ్రహ్మణ్యం రెడ్డి, మావిళ్ల విజయ్ కుమార్ రెడ్డి అడ్డుకుంటున్నారని.. ఫోన్లు చేసి బెదిరిస్తున్నారని.. వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని నేతలకు ఫిర్యాదు చేశాడు.

తన కొడుకు, కోడలు వెళ్లగొడితే రోడ్డుమీద గుడిపక్కన బతుకుతున్నానని.. తనవద్ద ఉన్న బ్యాగ్‌ను ఇద్దరు మహిళలు కొట్టేశారని.. దానిలో మూడు లక్షల డబ్బులు, నాలుగు సవర్ల బంగారం ఉందని. తనను కొట్టి బ్యాగ్ తీసుకెళ్లిన మహిళలపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోలేదని.. తనకు న్యాయం చేయాలని చిలకలూరిపేటకు చెందిన గోవుదేశి కోటేశ్వరమ్మ విజ్ఞప్తి చేశారు.

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 2021, మార్చి 21న వీఆర్‌ఏల నుండి వీఆర్‌ఓ-జీఆర్ 2 ప్రమోషన్ నిమిత్తం కౌన్సిలింగ్ పూర్తి చేసుకున్న తమకు ఇంకా పదోన్నతి కల్పించలేదని.. అర్హులైన తమకు ప్రమోషన్ ఇప్పించాలని పలువురు వీఆర్‌ఏలు గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేశారు.

ప్రకాశం జిల్లాకు చెందిన దాదాపు 25 వేల మంది **D.ed(SGT)** అభ్యర్థులు విజ్ఞప్తి చేస్తూ.. తాము దాదాపు 4 సంవత్సరాల నుండి **DSC** కోసం ఎదురు చూస్తూ సన్నద్ధమవుతున్నామని.. తీరా జిల్లాలో 80 పోస్టులకు మించి ఖాళీలు లేవని చూపిస్తున్నారని.. మిగతా జిల్లాల్లో పోలిస్తే.. ప్రకాశం జిల్లాలో చాలా తక్కువ ఉద్యోగాలు భర్తీ చేస్తున్నారని, ఎక్కువ టీచర్ పోస్టులను ప్రకటించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

అన్ని జిల్లాల్లోనూ ప్రభుత్వ జిల్లా పరిషత్, మున్సిపల్ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సంస్కృత ఉపాధ్యాయ పోస్టులు మెగా డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని పలువురు విన్నవించుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయితీలో ఈ-పంచాయతీ డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా పనిచేస్తున్న తమకు మినిమం టైం స్కేల్ అమలుచేయాలని.. జీతం నేరుగా ప్రభుత్వం ద్వారా ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.

తమకు 2022 నుండి రావాల్సిన రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, పీఆర్సీ, డీఏ, టెర్మినల్ బెనిఫిట్స్ ఇప్పించి తమను ఆదుకోవాలని **APEWIDC**కి చెందిన పలువురు రిటైర్డ్ ఉద్యోగులు గ్రీవెన్స్‌లో నేతలను అర్జీ ఇచ్చి విన్నవించుకున్నారు.

కృష్ణా జిల్లా చల్లపల్లి మండలం ఆముదార్లంక గ్రామానికి చెందిన పలువురు మత్స్యకారులు విజ్ఞప్తి చేస్తూ.. ఇటీవల వచ్చిన వరదల్లో తమ వలలు, పడవలు కృష్ణానదిలో కొట్టుకుపోవడంతో తాము తీవ్రంగా నష్టపోయి తమ జీవనాధారం కోల్పోయామని.. తమను ప్రభుత్వం ఆదుకోవాలని విన్నవించుకున్నారు

ఎస్సీ మాల నిరుపేద కుటుంబానికి చెందిన తనకు జీవన భృతికోసం ప్రభుత్వ భూమి రెండు ఎకరాలు కేటాయించాలని గత 20 సంవత్సరాల నుండి తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడంలేదని.. తనకు భూమిని కేటాయించాలని బాపట్ల జిల్లా అద్దంకికి చెందిన రామయోగి..మంత్రికి వినతి ఇచ్చి అభ్యర్థించారు.

ప్రశ్నాపత్రంలో ఉన్న పొరపాట్ల వలన తమకు మార్కులు తగ్గి.. ప్రస్తుత ప్రభుత్వం చేపడుతున్న కానిస్టేబుల్ నియామక దేహదారుఢ్య పరీక్షల్లో తమకు అర్హత లభించలేదని.. మార్కులను కలిపి తమను కూడా దేహదారుఢ్య పరీక్షల్లో పాల్గొనే అవకాశం కల్పించాలని పెద్దఎత్తున తరలివచ్చిన బాధిత అభ్యర్థులు.. నేతలకు విన్నవించారు.















చైతన్యరథం

# రూ.500 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి

- మంత్రుల కమిటీ వెల్లడి
- నిత్యావసరాల ధరల నియంత్రణపై చర్చ
- సబ్సిడీ ధరలపై బియ్యం, కందిపప్పు, పంచదార, పామాయిల్ విక్రయాలకు ఆదేశం
- సమావేశంలో పాల్గొన్న మంత్రులు నాదెండ్ల, పయ్యావుల, అచ్చెన్నాయుడు



అమరావతి (చైతన్యరథం): నిత్యావసరాల ధరల స్థిరీకరణ కోసం రూ.500 కోట్లతో నిధి ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్టు మంత్రుల కమిటీ వెల్లడించింది. అమరావతిలోని సచివాలయంలో నిత్యావసర ధరల పర్యవేక్షణపై మంత్రుల కమిటీ సమావేశమైంది. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగిన ఈ భేటీకి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. బియ్యం, కందిపప్పు, టమాట, ఉల్లి ధరల నియంత్రణపై చర్చించారు. టమాట, ఉల్లి నిల్వ చేసుకునే పద్ధతులపై మంత్రుల కమిటీ అధ్యయనం చేయనుంది. ప్రస్తుత మార్కెట్లో ధరల పరిస్థితిని మంత్రులు, అధికారులు సమీక్షించారు. ప్రత్యేక కౌంటర్లలో అమ్మకాల ద్వారా బియ్యం ధరల స్థిరీకరణ జరిగిందని, దీంతోపాటు కందిపప్పు ధరలు కూడా తగ్గినట్లు తెలిపారు. కేంద్రం దిగుమతి సుంకం పెంపుతో వంటనూనె ధరలు పెరిగాయని, అందుకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.

ప్రత్యేక కౌంటర్ల ద్వారా ప్రభుత్వం రూ.110లకు లీటర్ పామాయిల్ విక్రయిస్తోందన్నారు. దిగుమతిదారులు, హోల్ సేల్ నిర్వాహకులు, రిటైల్ దారులతో అప్పటికే చర్చలు పూర్తయ్యాయని, రాయితీ ధరలపై క్యూఆర్ కోడ్ ద్వారా వంటనూనె అమ్మకాలు జరపనున్నట్లు మంత్రులు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా బియ్యం, కందిపప్పు, పంచదారను సబ్సిడీ ధరలకు సరఫరా చేయమన్నట్లు వివరించారు. కందిపప్పు కేజీ రూ.67, పంచదార అర కేజీ రూ.16, పామాయిల్ లీటర్ రూ.110కి రైతు బజార్లతో పాటు రాష్ట్రంలోని 2200 రిటైల్ అవుట్‌లెట్ల ద్వారా సబ్సిడీ ధరలకు విక్రయించాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. కూటమి ప్రభుత్వ చర్యలతో గత నెలలో ఉల్లి, టమాట ధరలు తగ్గాయని వెల్లడించారు. 154 మండల కేంద్రాల్లో సీపీ యాప్ ద్వారా ప్రభుత్వం ప్రతీరోజూ ధరలపై విశ్లేషణ చేస్తుందన్నారు. సంస్కరణల్లో భాగంగా మార్కెట్ సెస్ 2 శాతం నుంచి 1 శాతానికి తగ్గించాలని నిర్ణయించారు.

# విద్యుదాఘాతానికి నలుగురు మృతి

- మంత్రులు అచ్చెన్నాయుడు, అనిత, సుభాష్, దుర్గేష్ దిగ్భ్రాంతి
- బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ

అమరావతి (చైతన్యరథం): విద్యుదాఘాతానికి గురై నలుగురు యువకులు మృతి చెందడంపై పలువురు మంత్రులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం తాడిపర్రులో ఈ ఘోర విషాదం జరిగింది. సోమవారం తెల్లవారుజామున సర్దార్ పాపన్న విగ్రహావిష్కరణకు ఫ్లెక్సీలు కడుతుండగా ఐదుగురు యువకులు విద్యుదాఘాతానికి గురయ్యారు. వీరిలో బొల్లా వీర్రాజు(26), మారిశెట్టి మణికంఠ (28), పామర్తి నాగేంద్ర(23), కాసగాని కృష్ణ(20) అక్కడికక్కడే మృతి చెందారు. ఎదిగి వచ్చిన కుమారులు చనిపోవడంతో 4 కుటుంబాల్లో విషాదం నెలకొంది. ఈ ప్రమాదంలో గాయపడ్డ యువకుడు తణుకు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతుల కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు.

కాగా ఈ ఘటనపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రుడికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను మంత్రులు ఆదేశించారు. అధైర్య పడవద్దని, ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని మృతుల కుటుంబాలకు ధైర్యం చెప్పారు. మంత్రులు సుభాష్, దుర్గేష్ తణుకు ప్రభుత్వాసుపత్రికి వెళ్లి క్షతగాత్రుడిని పరామర్శించారు. మృతుల కుటుంబాలను కలిసి ధైర్యం చెప్పారు.

# అనంతపురంలో నేడు 'డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్'

### ముఖ్య అతిథిగా హాజరవుతున్న హోంమంత్రి అనిత

అనంతపురం (చైతన్యరథం): అనంతపురంలో మంగళవారం జరగనున్న డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హోంమంత్రి వంగలపూడి అనిత హాజరుకానున్నారు. ఇందుకోసం హోం మంత్రి అనిత సోమవారమే అనంతపురం నగరానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనితకు అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, జిల్లా టీడీపీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, టూ మేన్ కమిటీ సభ్యుడు ఆలం నరసానాయుడు ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ జగదీష్ హోంమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.

# విద్యావ్యవస్థకు శాపంలా జగన్ జమానా

- 2.3 లక్షల విద్యార్థులు పాఠశాలలను వదిలేశారు
- కమీషన్ల కోసం పిచ్చి ప్రయోగాలు
- లోపభూయిష్ట విధానాలతో పాఠశాలలు సర్వనాశనం
- జగన్, వైసీపీ నేతలు జవాబు చెప్పాలి
- టీడీపీ అధికార ప్రతినిధి నీలయపాలెం విజయ్ కుమార్ ధ్వజం



అమరావతి (చైతన్యరథం): గత ప్రభుత్వ హయాంలో 2.3 లక్షల విద్యార్థులు ఎందుకు పాఠశాలలను వదిలేయాల్సి వచ్చిందో జగన్ రెడ్డి, వైసీపీ నేతలు సమాధానం చెప్పాలని టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్ నిలదీశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...వైసీపీ ప్రభుత్వం ఆర్థిక రంగాన్ని సర్వనాశనం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక దానిని చక్కదిద్దుతోందన్నారు. అలాగే విద్యారంగాన్ని సైతం వైసీపీ ప్రభుత్వం కకావికలం చేసింది. విద్యార్థుల భవిష్యత్తును అన్ని రకాలుగా నాశనం చేశారు. అప్పటి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ దీనికి అద్యుడుగా మారాడు. విద్యార్థుల భవిష్యత్తును తాకట్టు పెట్టారు. విద్యార్థుల్ని స్కూళ్ల నుంచి పంపేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల విద్యార్థులకు ఇంటి దగ్గరలో ఉన్న స్కూళ్లను మూసివేయించారు. కూటమి ప్రభుత్వం గత నాలుగు నెలల్లో ఈ విషయాలపై పరిశీలన చేసింది. 2 లక్షలకు పైగా విద్యార్థులు స్కూల్ డ్రాపవుట్స్‌గా మారారు. స్కూళ్లకు వెళ్లడం మానేశారు. 1నుంచి 15 సంవత్సరాల లోపు వారు కచ్చితంగా బడికి వెళ్లాలన్న నిబంధనలకు నీళ్లొదిలారు. జగన్ విద్యార్థుల విషయంలో అతి దారుణంగా వ్యవహరించారు. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు తోడు ఆ శాఖలో ఆరుగురు ఐఏఎస్ ఆఫీసర్లు ఉన్నా ఉపయోగం లేకుండా పోయింది. బహుశ ఏ శాఖలో కూడా ఇంతమంది ఐఏఎస్ ఆఫీసర్లు ఉండరేమో? విద్యాశాఖ దిగజారడంలో అప్పటి కీలక అధికారి ప్రవీణ్ ప్రకాష్ పాత్ర కూడా ఉంది. వైసీపీ హయాంలో విద్యాశాఖ ఏం సాధించిందో ప్రజలకు తెలపాలి. సీబీఎస్ఈ, బైజూస్ కంటెంట్, టోఫెల్ కోచింగ్ అంటూ కమీషన్లకు కక్కుర్తి పడ్డారు. నాడు నేడు పథకం ద్వారా స్కూళ్లకు రంగులు వేసి వేలకోట్ల రూపాయలు స్వాహా చేశారు. ఇంగ్లీష్ మీడియం, మధ్యాహ్న భోజన పథకంలో, ట్యాబ్‌ల కొనుగోలులో కూడా అవినీతికి పాల్పడ్డారు. జీవో నెంబర్ 117 తెచ్చి విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారు. 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు గ్రామాల్లో పాఠశాలలు అవసరం లేదని కొత్త కొత్త నిబంధనలు తెచ్చారు. 3వ తరగతి నుంచి అందరూ మండల కేంద్రానికి వెళ్లి చదువుకోవాలనే నిబంధన పెట్టారని విజయ్ కుమార్ దుయ్యబట్టారు.

**పిచ్చి ప్రయోగాలు**

కూటమి ప్రభుత్వం వచ్చాక ఆర్థిక రంగాన్ని తీర్చిదిద్దడానికి అనేక కష్టాలు పడాల్సి వచ్చింది. విద్యారంగాన్ని సరిదిద్దడం అంతకంటే కష్టం అవుతోంది. జగన్, విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఆ శాఖ సెక్రటరీ వీరంతా.. ఐబీ విద్యా విధానం మంచిదా, బైజూస్ కంటెంట్ మంచిదా, దేంట్లో కమీషన్లు ఎక్కువ అంటూ రీసర్చ్ చేయడంలో మునిగిపోయి విద్యార్థుల చదువులను సర్వనాశనం చేశారు. గత ఐదేళ్లలో రాష్ట్ర విద్యార్థులపై జగన్ ప్రభుత్వం పిచ్చి,పిచ్చి ప్రయోగాలు చేసింది. దీంతో ప్రభుత్వ బడుల నుంచి విద్యార్థులు లక్షల సంఖ్యలో వెళ్ళిపోయారు. స్కూళ్ళకు రంగులన్నారు, నాడు - నేడు అన్నారు, అన్ని స్కూళ్లలో బలవంతంగా ఇంగ్లీష్ మీడియం తెచ్చారు. మధ్యాహ్న భోజన పథకం పేరు మార్చారు. తర్వాత సీబీఎస్ఈకి మారి పోదాం అన్నారు, బైజూస్ కంటెంట్ ఫ్రీ అన్నారు ఆ పేరుతో పది లక్షల ట్యాబ్‌లు కొనిపించిన బైజూస్ ఓనర్ ఇప్పుడు అప్పులు పాలయి పారిపోయి దుబాయిలో దాక్కున్నాడు. చివర్లో కొత్తగా ఐబీ **(International Baccalaureate)** సిలబస్ అంటూ మరో వెర్రి ప్రయోగం చేశారు. దీంతో పెద్ద ఎత్తున విద్యార్థులు.. ప్రభుత్వ స్కూళ్ళు మాకొద్దు అని ప్రైవేటుస్కూళ్ళకు వెళ్ళారు. కొంత మంది పాఠశాల విద్యకు దూరమయ్యారు. ఇంత జరుగుతుంటే జగన్, విద్యాశాఖ మంత్రి, పాఠశాల విద్య కార్యదర్శులు చోద్యం చూస్తూ గడిపేశారని విజయ్ కుమార్ దుయ్యబట్టారు.

**లోపభూయిష్ట విధానాలతో..**

మరోపక్క పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. జగన్ ప్రభుత్వమే నియమించిన బాలకృష్ణ కమిషన్ చెప్పిన లెక్కల ప్రకారమే మూడేళ్లలో 27 వేల మంది ఉపాధ్యాయులు తగ్గిపోయారు. సింగిల్ టీచర్ స్కూళ్లు 9 వేలకు పైబడి ఉన్నాయి. 2022తో పోలిస్తే తరువాతి సంవత్సరాల్లో ప్రైవేటు స్కూళ్ళలో 5 లక్షల మంది విద్యార్థులు పెరిగినట్టు అధికారిక గణాంకాలే చెబుతున్నాయి. జగన్ పాలనలో ఒక్క ఉపాధ్యాయ పోస్టు కూడా భర్తీ చేయకపోవడమే విద్యా రంగానికి ఆయన చేసిన ద్రోహానికి అద్దం పడుతోంది. స్థూలంగా జగన్ ప్రవేశ పెట్టిన లోపభూయిష్ట విధానాలే విద్యారంగం నాశనానికి కారణమని విజయ్ కుమార్ ధ్వజమెత్తారు.

**హేతుబద్ధీకరణతో పాఠశాలల మూత**

మూడో తరగతి నుంచి సబ్జెక్టు టీచర్లతో బోధన పేరుతో చేసిన హేతుబద్ధీకరణతో చాలా పాఠశాలలు మూతపడ్డాయి. రాష్ట్ర వ్యాప్తంగా 4,234 ప్రాథమిక పాఠశాలల విద్యార్థులను ఉన్నత పాఠశాలల్లో ప్రభుత్వం విలీనం చేసింది. 3, 4, 5 తరగతులను తరలించడంతో 1, 2 తరగతుల పిల్లలే ఆ పాఠశాలల్లో మిగిలారు. కేవలం రెండు తరగతులే అక్కడ ఉండటం, పిల్లల సంఖ్య తక్కువగా ఉండటం, ఉపాధ్యాయుడు ఒక్కడే బోధించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలను ఆశ్రయించారు. పిల్లలు లేరనే కారణం చూపుతూ మరి కొన్ని స్కూళ్ళను మూసేసారు. 117 జీఓతో ఉపాధ్యాయులను తగ్గించి పిల్లలను బడికి దూరం చేశారని విజయ్ కుమార్ విమర్శించారు.

**విద్యా వ్యవస్థ ప్రక్షాళన**

ఈ నాలుగు నెలల్లో కూటమి ప్రభుత్వం ముందుగా జీవో నెంబర్ 117 ను రద్దు చేసింది. అంటే పాఠశాలల విలీనాలు వుండవు. మూసేసిన పాఠశాలలను తెరుస్తోంది. కొత్తగా 16 వేలకు పైగా టీచర్ పోస్టుల భర్తీ కోసం డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తోంది. దానికి ముందుగా ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నిర్వహించి ఫలితాలను కూడా విడుదల చేసింది. బైజూస్, ఐబీ అంటూ కమీషన్‌ల కోసం చేసే ప్రహసనాలకు స్వస్తి పలికింది. విద్యాశాఖలో సమూల మార్పులు తెచ్చి, కమీషన్ల వ్యవస్థలను రద్దు చేసింది. వచ్చే సంవత్సరం మొదట్లో ఇవ్వాల్సిన స్కూల్ యూనిఫారం, పుస్తకాలు షూలు, బెల్ట్ లకు ఇప్పటి నుంచే సేకరణ మొదలు పెట్టింది. పూర్తి పారదర్శకతతో, కౌన్సిలింగ్ ద్వారా టీచర్ల బదిలీలు చేపట్టిందని నీలాయపాలెం విజయ్ కుమార్ వివరించారు.

# కోడెలకు టీడీపీలో ఎప్పుడూ సముచిత స్థానం



- ఆయన గౌరవ మర్యాదలకు ఎక్కడా భంగం వాటిల్లదు
- ఆయన విగ్రహం దొంగచాటుగా పెట్టాల్సిన అవసరం లేదు
- ఘనంగా అందరి సమక్షంలో ఆవిష్కరిస్తాం
- మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టీకరణ

అమవరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీలో మాజీ మంత్రి కోడెల శివప్రసాద్‌కు ఎప్పుడూ సముచిత స్థానం ఉంటుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీకి కోడెల చేసిన సేవలు వెల కట్టలేనివని పేర్కొన్నారు. కోడెల గౌరవ మర్యాదలకు ఎక్కడా భంగం వాటిల్లదని ఆయన అభిమానులకు హామీ ఇచ్చారు.

పల్నాడు జిల్లాలో కోడెల అంటే తెలియని వారు ఎవరూ లేరని అలాంటి మహా నాయకుడి విగ్రహాన్ని దొంగచాటుగా అర్ధంతాత్రి వేళ పెట్టాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. త్వరలోనే కోడెల శివప్రసాద్ విగ్రహాన్ని అన్ని అనుమతులతో జిల్లా నాయకులందరి సమక్షంలో గౌరవప్రదంగా ప్రతిష్ఠిద్దామని పేర్కొన్నారు. అయితే కొన్ని శక్తులు ఉద్దేశపూర్వకంగా సమస్యలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయన్నారు. స్వార్థ రాజకీయాల కోసం పార్టీకి నష్టం కలిగించేలా ఎవరు ప్రవర్తించినా సహించేది లేదని స్పష్టం చేశారు.

**కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పశ్చిమ గోదావరి, పల్నాడు జిల్లాల ప్రజాప్రతినిధులు, కూటమి నేతలతో సోమవారం నాడు మంత్రి గొట్టిపాటి రవికుమార్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రెండు జిల్లాలకు ఇంచార్జ్ మంత్రి హోదాలో ఆయా జిల్లాల నాయకులతో మాట్లాడారు. గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదుపై స్థానిక ఎమ్మెల్యేలు, కూటమి నేతలు దృష్టి పెట్టాలని కోరారు. ఓటరు నమోదులో సమస్యలుంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. గతంలో మాదిరిగానే పట్టభద్రుల ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సమాయత్తంగా ఉండాలన్నారు. 6వ తేదీతో ఓటరు నమోదు గడువు పూర్తవుతున్న నేపథ్యంలో త్వరితగితన ఓట్ల నమోదు చేపట్టాలని పేర్కొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, పేరాబత్తుల రాజశేఖర్ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

# పర్యావరణ రక్షణ కోసం సైకిల్ యాత్ర

- పశ్చిమ బెంగాల్ యువకుడికి టీడీపీ నేతల అభినందన



అమరావతి (చైతన్యరథం): పర్యావరణాన్ని పరిరక్షించుకుంటేనే భవిష్యత్ తరాలు బాగుంటాయని టీడీపీ నేతలు అన్నారు. ప్రకృతిని కాపాడుకుంటూ, మొక్కలు పెంచి పర్యావరణ పరిరక్షణపై ప్రజలను చైతన్యం చేసే లక్ష్యంతో కౌశిక్ దాస్ అనే యువకుడు పశ్చిమ బెంగాల్‌లోని నదియా జిల్లా కళ్యాణి ప్రాంతం నుండి సైకిల్ యాత్ర చేపట్టాడు. అందులో భాగంగా వివిధ రాష్ట్రాలను దాటి ఏపీకి చేరుకుని సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్లరామయ్య, పార్టీ నేతలు బుచ్చి రాంప్రసాద్, కోడూరు అఖిల్‌లను కలుసుకొని.. పర్యావరణహితం కోసం తాను చేస్తున్న యాత్రను వారికి తెలియజేశాడు.ఏపీలో పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని.. మొక్కలు నరకడాన్ని నిషేధించి.. మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించాలని కోరాడు. భవిష్యత్ తరాల బాగు కోసం.. మంచి సమాజం కోసం, ప్రజారోగ్యం కోసం పర్యావరణాన్ని కాపాడుకోవడం ఎంతో అవసరం అన్నారు.. తాను 14 రోజుల క్రితం యాత్ర ప్రారంభించి 1400 కిలోమీటర్లు పూర్తి చేసుకున్నట్లు చెప్పాడు. తన యాత్రకు సహకరించాలని కోరాడు. ఈ సందర్భంగా నేతలు.. అతడిని అభినందిస్తూ.. జాగ్రత్తగా యాత్రను పూర్తి చేసుకోవాల్సిందిగా సూచనలు చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం యువత నడుం బిగించడం ప్రశంసనీయమన్నారు.పర్యావరణహితం వల్లే..భవిష్యత్ తరాలు పదికాలాలు బాగుంటాయని తెలిపారు.పర్యావరణ పరిరక్షణకు అందరూ కట్టుబడి ఉండాలన్నారు.

# ఆంధ్రా ఎస్కోబార్ జగన్‌రెడ్డి!

స్మాల్ అమెరికాలోని కొలంబియా డ్రగ్స్‌కు ప్రసిద్ధి. అక్కడినుంచి మాదక ద్రవ్యాలు అమెరికాకు సరఫరా అవుతుంటాయి. అక్కడ పేద కుటుంబంలో జన్మించిన ఎస్కోబార్ తిరుగులేని మాఫియా డాన్‌గా ఎదిగారు. మెదలిన్ అనే ప్రాంతంలో తన నేర సామ్రాజ్యాన్ని స్థాపించారు. మాదకద్రవ్యాల ముఠాకు నాయకత్వం వహించాడు. ఆ రోజుల్లోనే కొన్ని లక్షల కోట్లు సంపాదించి పెద్ద నేర సామ్రాజ్యాన్నే స్థాపించాడు. అతనికి ఎవరైనా ఎదురు తిరిగితే చంపేసేవాడు. పోలీసు అధికారులను చెప్పుచేతల్లో పెట్టుకుని, మాట వినివారిని భయభ్రాంతులకు గురిచేసేవాడు. కొలంబియాలోని అన్ని వ్యవస్థలపై అతడు పెత్తనం సాగించారు. ఎస్కోబార్‌లోని లక్షణాలన్నీ జగన్‌రెడ్డిలో వున్నాయనే.. జగన్‌ను ప్యాబ్లో ఎస్కోబార్‌తో సరిపోల్చారు సీఎం చంద్రబాబు. ఒకానొక దశలో కొకైన్ కింగ్ ఎస్కోబార్‌కు లెక్కపెట్టలేనంతంగా డబ్బు వచ్చిపడేది. వాటిని లెక్కించేందుకు పెద్దపెద్ద మెషిన్లు తెచ్చేవారు. 70, 80 దశకాల్లో సుమారు రెండు దశాబ్దాలపాటు అతడి హవా కొనసాగింది. ఈ విషయంలో కూడా జగన్‌రెడ్డికి పోలిక ఉంది. అధికారాన్ని అడ్డుపెట్టుకుని దాదాపు రూ.8 లక్షల కోట్లు అక్రమంగా సంపాందించినట్టు అంచనా. విపరీతంగా డబ్బు సంపాదించాలనే దురాశ జగన్‌రెడ్డిలో ఉంది. ఎస్కోబార్‌కి కూడా తన వద్ద ఎంత డబ్బుందో అతడికే తెలియదు. జగన్‌రెడ్డి పరిసితీ అంతే. ఎస్కోబార్‌కు చిన్నతనంలో పేదరికం కారణంగా డబ్బుపై విపరీతమైన ఆశ పెరిగింది. 2004కు ముందు వైఎస్ కుటుంబం కూడా ఆర్థిక ఇబ్బందుల్లో వున్న సమయంలో హైదరాబాద్‌లో ఇల్లు అమ్మకానికి పెట్టారు. ఆనాడు ఇంటిని క్రమబద్ధీకరించింది సీఎం చంద్రబాబు. వైఎస్ కుటుంబం పేదరికంలో లేకపోయినా రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత డబ్బు అవసరమైంది. అది చూసిన జగన్‌రెడ్డికి విపరీతంగా డబ్బు సంపాదించాలన్న ఆశ కలిగింది. 2004లో తండ్రి వైఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారాన్ని అడ్డం పెట్టుకొని రెండు చేతులతో ప్రజాధనం దోచేశాడు. ఆంధ్రప్రదేశ్‌ను సొంత జాగీరుగా మార్చుకొని జనం సొమ్ముతో విశాఖలోని రుషికొండపై మాజీ సీఎం జగన్‌రెడ్డి నిర్మించుకున్న అత్యంత విలాసవంతమైన ప్యాలస్‌పై ఇప్పటికీ దేశవ్యాప్తంగా చర్చ జరిగింది. ప్రకృతి వనరుల విధ్వంసం, ప్రజాధనం ఎలా దుర్వినియోగం చేశారో చెప్పడానికి జగన్‌రెడ్డే ఉదాహరణ. తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం రుషికొండపై పర్యావరణానికి విఘాతం కలిగిస్తూ జగన్‌రెడ్డి సాగించిన అరాచకం మాటల్లో చెప్పలేనిదే. విశాఖలో రుషికొండ పర్యాటకులకు అత్యంత ఆకర్షణీయమైన ప్రాంతం. పచ్చని కొండలను తవ్విపారేసి పర్యావరణాన్ని నాశనం చేసి.. ఏటా రూ.15 కోట్ల వరకు ఆదాయం వచ్చే భవనాలను నిలువునా కూల్చేసి.. జగన్‌రెడ్డి జల్సా భవనాలు నిర్మించారు. అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ నిబంధనలకు విరుద్ధంగా రుషికొండపై 9.88 ఎకరాల్లో 13,140 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మాణాలు చేసి విజయనగర, కళింగ, వేంగి, గజపతి బ్లాకులుగా ఏడు భవనాలు నిర్మించారు. ఇందులో విజయనగర బ్లాక్ -1, 2, 3 పేరిట అత్యంత ఖరీదైన విల్లాలు నిర్మించి మూడు విలాసవంతమైన భవనాలను తన కుటుంబానికి కట్టించుకొన్నారు. ఈ భవనాల నిర్మాణాలు పూర్తి సెంట్రల్



ఏసీ కలిగి పూర్తి గ్రానైటెడ్ ఫినిషింగ్‌తో అత్యాధునిక ఎలక్ట్రిక్ టెక్నాలజీ, భారీ స్క్రీన్లు, విలాసవంతమైన బెడ్రూంలు, బాత్రూంలు కలిగి ఉన్నాయి. ఈ ప్రాజెక్టుకు మొత్తం రూ.500 కోట్లు ఖర్చు చేశారు. ఇంటీరియర్, ఫర్నిచర్, మౌలిక సదుపాయాల కోసమే రూ.150 కోట్లు ఖర్చు చేసినట్టు తెలుస్తోంది. ఒక ముఖ్యమంత్రి తన విలాసం కోసం పర్యావరణాన్ని నాశనం చేసి ప్యాలెస్ కట్టడం చరిత్రలో ఇదే ప్రథమం. రుషికొండ ప్యాలెస్‌లోని ఫర్నిచర్, షాండ్లియర్స్, కమోడ్స్ చూస్తే కళ్లు బైర్లు కమ్ముతాయి. ఉత్తరాంధ్ర సాగు నీటిపారుదల ప్రాజెక్టుల కోసం గత ఐదేళ్లలో రూ.400 కోట్లు కూడా ఖర్చు చెయ్యని జగన్‌రెడ్డి.. తన విలాసాలు, జల్సాల కోసం రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నాడంటే అతను రాజకీయాల్లో ఉండటానికి అర్హుడేనా? అని ప్రజలు నిర్ణయించుకోవాలి. రుషికొండపై నిర్మించిన ప్యాలెసను చూస్తుంటే, ప్యాలెస్ బ్లూప్రింట్‌తోపాటు వైశాల్యం, ఒక్కో బ్లాక్‌లో నిర్మాణాల ప్రత్యేకతలు విజయనగర బ్లాక్‌లోని విలాసవంతమైన బాత్‌రూమ్‌లు, మసాజ్‌రూమ్, మరుగుదొడ్డి కమోడ్‌లు, ఫ్యాన్‌లు, కళింగ బ్లాక్‌లోని విశాలమైన సమావేశ మందిరం, గజపతి, వేంగీ బ్లాక్‌లలో విదేశాల నుంచి తెప్పించిన రాజరికం ఉట్టిపడేలా కనిపిస్తున్న ఫర్నిచర్, ఇంటీరియర్‌ను చూసిన సీఎం చంద్రబాబుకు నోట మాటరాలేదు. ఒక వ్యక్తి విలాసవంతమైన జీవితం, స్వార్థం కోసం ఇంతగా బరితెగించడం చూసి స్థాణువయ్యారు. అందుకే -జగన్‌రెడ్డిని ఆంధ్ర ఎస్కోబార్‌గా చంద్రబాబు అభివర్ణించేది. అధికారాన్ని అడ్డంపెట్టుకుని అడ్డగోలుగా ఎలా వ్యవహరించారో చెప్పడానికి ఇదొక కేస్ స్టడీ. తాను రాజుని, రారాజుని, చక్రవర్తిని అనుకున్నాడో లేకపోతే శాశ్వతంగా అధికారంలో ఉండిపోతాననుకున్నాడో తెలీదుకానీ, రాష్ట్రపతిభవన్, వైట్‌హౌస్‌లో కూడా లేనివిధంగా కారిడార్ నిర్మించారు. 200 టన్నుల సామర్థ్యమున్న ఏసీలను ఏర్పాటు చేయడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? ప్రజాధనం అంటే బాధ్యత లేని, ప్రజలంటే లెక్కలేని, ప్రజాస్వామ్యమంటే భయంలేని పాలకులు ప్రభుత్వ సొమ్ము రూ.కోట్లు కుమ్మరించి, వ్యక్తిగత విలాసాల కోసం ప్యాలెస్‌లు నిర్మించుకున్న జగన్‌రెడ్డికి ప్రజల గురించి మాట్లాడే అర్హత ఉన్నదా?

ప్రజలకు ఉపయోగపడే కట్టడాలను తీసేసి మళ్లీ టూరిజం ప్రాజెక్టు కడతామని జనానికి అబద్ధాలు చెప్పి గుట్టుచప్పుడు కాకుండా అక్కడ ప్యాలెస్‌ను కట్టుకున్నారు. అదో రాజభవనమని, అలాంటిది దేశ ప్రధానికి కూడా లేదని తేలింది. జనం డబ్బుతో జల్సా చేయడానికి ప్యాలెస్ కట్టుకున్నారని ప్రపంచానికి అర్థమైంది. దేశ పార్లమెంటు భవన నిర్మాణానికి అయిన ఖర్చు రూ.700 కోట్లు మాత్రమే. కానీ, ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలు పన్నుల రూపంలో చెల్లించిన సొమ్ముతో సొంత అవసరాల కోసం రూ.500 కోట్లతో భారీ ప్యాలెస్ నిర్మించుకోవడం పెత్తందారీతనానికి నిదర్శనం. తాడేపల్లిలో ప్యాలెస్ నిర్మాణానికి వందల కోట్ల ప్రజా ధనాన్ని దారపోశారు. తన బండారం బయట పడటంతో ప్రధానులు, రాష్ట్రపతులు వస్తే ఉండడానికి నిర్మాణాలు చేసినట్లు కొత్త కథలు చెప్పారు. నిజంగా ప్రధాని, రాష్ట్రపతిలాంటి వారి కోసమే అయితే గుట్టుగా ఎందుకుంచారు? తన రాజభోగాన్ని కప్పి పెట్టేందుకు ప్రధాని, రాష్ట్రపతిపైకి నెపాన్ని నెట్టారు. ప్రజలపై చెత్త పన్ను పేరుతో వంద రకాల పన్నులేసి, ఆర్టీసీ, విద్యుత్, పెట్రోల్ డీజిల్ ధరల బాదుడుతో రక్తాన్ని పీల్చి పిప్పి చేసి, ఇలాంటి భారీ ప్యాలెస్లు నిర్మించుకున్న వ్యక్తికి పేదలు గురించి మాట్లాడే అర్హత ఉన్నదా? అప్పులు చేసి విలాసవంతంగా ఉండేందుకు ప్రజల సొమ్మును దారబోసిన జగన్‌రెడ్డి పేదల మనిషి ఎలా అవుతాడు? సొంత విలాసాల కోసం, సొంత ఆడంబరాల కోసం ప్రజల రక్తాన్ని జుర్రుకున్న జలగ ఈ జగన్ రెడ్డి. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించిన మంగళగిరిలోని ఎయిమ్స్ ఆస్పత్రికి రూ.5 కోట్లు ఖర్చు చేసి తాగునీరు ఇవ్వడానికి చేతులు రాలేదు. కానీ రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నాడు. కోర్టుల కళ్లకు గంతలుకట్టి రూ.500 కోట్లు ఖర్చుపెట్టి సీఎం క్యాంపు కార్యాలయం పేరిట రాజప్రసాదం నిర్మించడం జగన్ మితిమీరిన అహంకారానికి పరాకాష్ఠ. కాకినాడ-విశాఖపట్నం పెట్రో కారిడార్ కలసాకారం చేసివుంటే లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చి భారీ సంఖ్యలో ఉపాధి అవకాశాలు పెరిగి ఉత్తరాంధ్ర ఆర్థికంగా అభివృద్ధికి దోహద పడేది. అది వదిలేసి సీఎం కార్యాలయం ఆట్టహాసంగా కడితే రాష్ట్రానికి ఒరిగే ప్రయోజనమేమిటి? అందుకే ఎస్కోబార్‌లో ఉన్న అన్ని అవలక్షణాలూ జగన్‌లో ఉన్నాయి కనుకే.. అతనిని ముఖ్యమంత్రి చంద్రబాబు 'ఆంధ్రా ఎస్కోబార్'తో పోల్చారు. దీనికి మాత్రం జగన్ అర్హుడు!

- నీరుకొండ ప్రసాద్

# చదువుకు పట్టిన చెద.. జగన్!



**గత పాలకుడి ఐదేళ్ల విధ్వంస రాజకీయాలకు నిర్వీర్యమైన వ్యవస్థల్లో.. ప్రధానంగా చెప్పుకోవాల్సింది చదువుల వ్యవస్థ. అసమర్థ విధానాలతో విద్యా వ్యవస్థను సమూలంగా నాశనం చేసి.. నాలుగైదు తరాల భవిష్యత్‌ను బండబార్చిన ఘనుడు జగన్. ఆంధ్రప్రదేశ్ విద్యా ప్రమాణాల స్థాయిని అధఃపాతాళానికి తొక్కేసిన జగన్ -కూటమి ప్రభుత్వం చేపట్టిన చదువుల సంస్కరణలపై అసత్యాలను ప్రచారం చేయడం.. విద్యారంగంపట్ల అతనికున్న అమిత ద్వేషానికి నిలువెత్తు నిదర్శనం. తనకు అబ్బని చదువు రాష్ట్ర ప్రజలకెందుకున్న అహంభావమే.. జగన్ జమానాలో తీసుకున్న ప్రతి నిర్ణయంలో కనిపిస్తుందనటం అతిశయోక్తి కాదు. అలాంటి జగన్.. భ్రష్టుపట్టిన విద్యా వ్యవస్థను సంస్కరించడాన్ని జీర్ణించుకోలేకపోతున్నాడు. సింపుల్‌గా చెప్పాలంటే -చదువులకు పట్టిన చెద జగన్!**

ఉజ్జ్వల భవిష్యత్తుకి ఉవ్విళ్లూరే విద్యార్థులు, యువత ఆశలకు ఊపిరిపోసి.. విజయ తీరాలకు చేర్చే సంకల్పంతో చంద్రన్న సారథ్యంలోని కూటమి ప్రభుత్వం సంస్కరణలు చేపట్టింది. ప్రపంచ వేదికలకు తెలుగు తేజాలను చేర్చాలన్న సంకల్పంతో -జాతీయ అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన విద్యా సంస్థలకు రాష్ట్రంలో పునాదులు వేసింది, వేస్తోంది. చదువుకు వెనుకబాటు ఉండకూడదన్న సంఘ్పంకల్పంతో -బడుగు బలహీన వర్గాల పిల్లలను ఉన్నత విద్యావంతులుగా మలుస్తున్నదీ చంద్రబాబు ప్రభుత్వమే. వర్తమానంలోని ప్రతి నలుగురు ప్రవాస భారతీయుల్లో ఒకరు తెలుగువారున్నారంటే.. చంద్రబాబు గతంలో వేసిన బీజాలే కారణం. అది -జగమెరిగిన సత్యం. నాలుగు దశాబ్దాలుగా రాష్ట్ర ప్రగతి సాధనకే అంకితమైన చంద్రబాబు -ఉమ్మడి రాష్ట్రంలో నెలకొల్పిన అత్యుత్తమ విద్యా సంస్థలే తెలుగు ప్రజలను ఆ స్థాయికి చేర్చాయని చెప్పడానికి లెక్కలేనన్ని ఘట్టాలే నిదర్శనం. నాలెడ్జ్ స్టేట్‌గా ఏపీని తీర్చిదిద్దాలన్న చంద్రబాబు అంకిత భావానికి నిదర్శనాలు -ఐఎస్‌బీ, నల్సార్, బాసర ట్రిపుల్ ఐటీ, ఐఐటీ, నిట్, జీనోమ్ వ్యాలీ, ద్రవిడియన్ వర్సిటీల్లాంటి 11 ఉన్నత విద్యాసంస్థలు. విద్య -ప్రజల ప్రాథమిక హక్కు అని నమ్మారు కనుకే.. కిలోమీటర్‌కి ఒక ప్రాథమిక పాఠశాల పెట్టారు. 3 కిలోమీటర్లకొక ప్రాథమికోన్నత పాఠశాల నెలకొల్పారు. 5 కి.మీకి ఒక ఉన్నత పాఠశాల, మండలానికో ఇంటర్ కళాశాల, డివిజన్‌కొక ఇంజనీరింగ్ కాలేజీ, జిల్లాకో మెడికల్ కాలేజీ.. ఇవన్నీ చంద్రబాబు పుణ్యమే. మూడుసార్లు ముఖ్యమంత్రి బాధ్యతలు నిర్వర్తించిన చంద్రబాబు.. తొమ్మిది డీఎస్సీలు వేసి.. 2.32 లక్షలమందిని ఉపాధ్యాయులుగా నియమించారు. నాల్గవసారి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన వెంటనే -సుమారు 16.5వేల టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీవేసి.. చారిత్రాత్మక తొలి ఐదు సంతకాలలో ఒక సంతకం చేసి చెరగని ముద్రవేశారు. రాష్ట్రంలోని టీచర్లలో మెజారిటీ వర్గం చంద్రబాబు నియమించిన టీచర్లేనని చెప్పడానికి సంకోచాలు అక్కర్లేదు. నవ్యాంధ్రలో ఎయిమ్స్, ఐఐటీ, ఐఐఎం, ఐఐఎస్ఇఆర్‌లాంటి 19 ఉన్నత విద్యా సంస్థల్ని స్థాపించిన ఘనత చంద్రబాబుది. రెసిడెన్షియల్ స్కూళ్లు, బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల ఏర్పాటుతో లక్షలాది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులను ఐటీకి అనుసంధానించిన ఘనతా చంద్రబాబుదే. విద్యా వ్యవస్థను భ్రష్టుపట్టించి మహా పాపానికి ఒడిగట్టిన జగన్.. పాలనా సంస్కరణలలో విద్యా వ్యవస్థను పతాక స్థాయికి తీసుకెళ్తున్న కూటమి సర్కారుపై బురద జల్లడం మహా నేరానికి ఒడిగట్టడమే. విధ్వంస రాజకీయం తప్ప వికాస రాజకీయాల నిర్వచనమే తెలీని జగన్.. 'చంద్రబాబు ఇంగ్లీషు వ్యతిరేకి' అంటూ అసత్య ప్రచారాలు చేయడం దిగజారుడు రాజకీయమే. మున్సిపల్ స్కూళ్లలో ఇంగ్లీషును పైలెట్ ప్రాజెక్టుగా ప్రవేశ పెట్టిందే చంద్రబాబన్న విషయం తెలుసుకోకుండా మాట్లాడటం మూర్ఖ లక్షణం.

### కంస మామను క్షమించగలమా?

విద్యార్థిలోకానికి తానే మామనంటూ గొప్పలు చెప్పుకున్న జగన్ -ఐదేళ్ల పాలనలో కంసమామనే మరిపించాడు. నాడు- నేడు ముసుగులో విద్యారంగాన్ని భ్రష్టుపట్టించాడు. కమీషన్ల కక్కుర్తితో వ్యవస్థను దిగజార్చాడు. మునుపటి చంద్రబాబు ప్రభుత్వ హయాంలో -టెన్త్ సరాసరి ఉత్తీర్ణతా శాతం 92.9. జగన్ జమానాలో అది 69.76 శాతానికి పడిపోయింది. ఇదొక్కటి చాలు -విద్యా వ్యవస్థని జగన్ ఎంతగా భ్రష్టుపట్టించాడో అర్థం చేసుకోవడానికి. పాఠశాలలకు పార్టీ రంగులేసి -రూ.3వేల కోట్లు కొట్టేసిన ఘనుడు జగన్‌రెడ్డి. బైజూస్‌తో ఒప్పందాలు కుదుర్చుకుని -రూ.1200 కోట్లకు బాలల భవిష్యత్‌ను అమ్మేసిందీ గత పాలకుడే. ఐదేళ్లలో సుమారు 7.65 లక్షలమంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి -ప్రయివేట్ పాఠశాలలకు తరలిపోయారంటే.. ఏ స్థాయిలో విద్యను వ్యాపారం చేసి ఉంటారో లెక్కలేయడం పెద్ద కష్టమేమీ కాదు. ఏకోపాధ్యాయ పాఠశాలల్ని పదివేలకు పెంచేసి.. 4,234 ప్రాథమిక పాఠశాలలను విలీనం చేసేసి.. లక్షలాది పేద విద్యార్థుల భవితను కాలరాసిన పాపం ముమ్మాటికీ జగన్ రెడ్డిదే. జగన్ జమానాలో చేపట్టిన మరో గొప్ప విద్యా సంస్కరణ -ఎయిడెడ్ స్కూళ్లు రద్దుచేసి భూములను తెగనమ్ముకోవడం.. బడుగు, బలహీన వర్గాల విద్యార్థులను రోడ్డున పడేయడం. ఇదీ జగన్‌రెడ్డి కుసంస్కరణా విధానం!!

ఐదేళ్లు అంధకారంలో జూనియర్ కాలేజీలు

జగన్‌రెడ్డి హయాంలోనే ఇంటర్ విద్యార్థుల భవిష్యత్ అంధకారమయమైంది. అసమర్థ సంస్కరణా విధానంతో ఇంటర్ విద్యలో జగన్ సర్కారు సాధించిన గొప్ప ఫలితం.. ఫస్టియర్ ఫెయిల్ శాతం 62, సెకండియర్ 42 శాతం సాధించడం. సగానికి సగం రెగ్యులర్ లెక్చరర్లు లేకుండానే విద్యా బోధన సాగిపోయింది. ఇంటర్ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం ఎత్తేశారు. లెక్చరర్లు లేకుండా.. 249 ఉన్నత పాఠశాలల్లో ఇంటర్ కోర్సు ప్రారంభిస్తే.. 2023లో ఫస్టియర్‌లో కేవలం 12శాతం ఉత్తీర్ణత నమోదైందంటే.. జగన్ జమానాలో విద్యా వ్యవస్థ దయనీయ స్థితిని అర్థం చేసుకోవచ్చు. హైస్కూల్ ప్లస్‌లో సున్నా ఫలితాలు సాధించడం మరీ దారుణం. విద్యార్థులు చెల్లించిన రూ.200 కోట్లు ఫీజులు మాత్రం.. ఇంటర్ బోర్డు నుంచి దారి మళ్లించడం.. జగన్ నీచరాజకీయ విధానానికి నిదర్శనం.

అమ్మఒడి పేరుతో తల్లుల్ని మోసం చేశాడు. విద్యాదీవెన పేరిట విద్యార్థుల్ని దగాచేశాడు. జగన్‌రెడ్డి మోసంతో మొత్తం విద్యావ్యవస్థే మనోవేదనకు గురైంది. విద్యార్థినీ విద్యార్థులు అవమానభారంతో ఆత్మహత్యాయత్నాలకు పాల్పడ్డారు. చంద్రబాబు హయంలో నేరుగా కళాశాలలు, వర్సిటీలకే ఫీజుల రీయింబర్స్‌మెంట్ వెళ్లేవి. జగన్మోసపురెడ్డి నిర్వాకంతో.. కళాశాల యాజమాన్యాల ఒత్తిడి తట్టుకోలేక భావిభారత పౌరులు బలైపోయారు. ప్రైవేట్ కళాశాలల్లో పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ 2020-21 నుంచి రద్దు చేశారు. గత ఐదేళ్లలో బకాయి పెట్టిన నాలుగు విడతల విద్యాదీవెన సొమ్ము రూ.2,800కోట్లు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద పీజీ విద్యార్థులకు ఎగ్గొట్టిన సొమ్ము రూ.450కోట్లు. విద్యాదీవెనకింద 2023లో తగ్గించిన రూ.120 కోట్లతో.. విద్యార్థులకు జగన్‌రెడ్డి పెట్టిన శఠగోపం రూ.3,400 కోట్లు!!

ఇక అంబేద్కర్ విదేశీ విద్యా పథకం కింద చంద్రబాబు 5వేల మందికిపైగా యువతను విదేశాలకు పంపితే, జగన్‌రెడ్డి అంబేద్కర్ పేరును తొలగించి.. తన పేరు పెట్టుకుని.. ప్రమాణాల మెలికపెట్టి పేద విద్యార్థుల విదేశీ విద్య కలను చిదిమేసాడు.

కేంద్ర ఉన్నత విద్యా శాఖ విడుదల చేసిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) 2023లో రాష్ట్ర విశ్వవిద్యాలయాలు, కళాశాలలు చిట్టచివర నిలిచాయి. 2019లో ఆంధ్రా యూనివర్సిటీ దేశంలో 29వ ర్యాంకులో ఉంటే, జగన్ జమానాలో 76వ ర్యాంక్‌కు దిగజారింది. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ (పీఏబీ) ఆధ్వర్యంలో నిర్వహించిన మినిట్స్ ప్రకారం డ్రాప్ ఔట్స్‌లో జాతీయ సగటు 12.6 ఉంటే, జగన్ జమానాలో రాష్ట్ర సగటు 16.7 శాతానికి చేరింది. నీతిఆయోగ్ సర్వే ప్రకారం టీడీపీ హయాంలో నాణ్యమైన విద్యలో ఏపీ 3వ స్థానంలో ఉంటే.. దాన్ని జగన్‌రెడ్డి 19వ స్థానానికి చేర్చాడు. ఫౌండేషనల్ లెర్నింగ్ అండ్ న్యూమరసీలో 29వ స్థానానికి దిగజార్చాడు. అరకొర వసతులతో, శిక్షణలేని టీచర్లతో ఇంగ్లీష్ మీడియం అంటూ కొత్త పల్లవి అందుకుని విద్యార్థులను రెంటికీ చెడ్డ రేవడిలా తయారు చేసాడు జగన్‌రెడ్డి. టీచర్లతో మద్యం షాపుల వద్ద మద్యం అమ్మించి, మరుగుదొడ్ల శుభ్రం చేయించిన హీన చరిత్ర జగన్‌రెడ్డిది.



**ప్రచారార్భాటం వద్దు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టిపెట్టండి. బడి ఈడు పిల్లలు బయట ఉండడానికి వీల్లేదు. ఈ విషయంలో కఠినంగా ఉండండి. ప్రైవేటు విద్యాసంస్థలతో ప్రభుత్వ పాఠశాలలు పోటీపడాలి. ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకోండి. పాఠశాల విద్యపై ప్రభుత్వం రూ.32వేల కోట్లు ఖర్చుచేస్తోంది. క్షేత్రస్థాయిలో దీనికి తగిన ఫలితాలు కనిపించాలి.**

**-చంద్రబాబు నాయుడు**

### సంస్కరణల దిశగా చంద్రన్న సర్కారు

- విద్యాశాఖను సమూల ప్రక్షాళనకు నడుంగట్టింది కూటమి సర్కారు. దానికి సంకేతానికి చంద్రబాబు పెట్టిన సంతకమే -16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్.
- వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన ఇంటర్ కాలేజీ విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, బ్యాగులు పథకం పునరుద్ధరించింది.
- పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానం అమలుతో తల్లిదండ్రులపై భారం తగ్గించింది.
- అన్ని స్కూళ్లలో ఇంటర్‌నెట్ తప్పనిసరి చేసింది.
- బాల్యంనుంచే మహిళలను గౌరవించేలా పాఠ్యంశాల్లో మార్పులకు శ్రీకారం చుట్టింది.
- ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం పునరుద్ధరించింది.
- విదేశీ విద్యా బకాయిల చెల్లింపునకు రూ.33 కోట్ల నిధులు విడుదల చేసింది.
- వైసీపీ సర్కారు పెట్టిన డైట్ ఛార్జీల బకాయిలు చెల్లింపునకు రూ.110 కోట్లు విడుదల చేసింది.
- రూ.20.52 కోట్ల కాస్మొటిక్ ఛార్జీల బకాయిల విడుదల చేసింది.
- ప్రీ మెట్రిక్, పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్పుల నిమిత్తం కేంద్రం వాటా 133.78 కోట్లతోపాటు రాష్ట్రవాటాగా 89.18 కోట్లు విడుదల చేసింది.
- 90మంది ఎస్టీ యువతను కొత్తగా ఉపాధ్యాయులుగా నియామకపు ఉత్తర్వులిచ్చింది.
- 700 కోయభారతి టీచర్ పోస్టులు భర్తీ చేస్తోంది. మదనపల్లె డిగ్రీ కాలేజీ సిబ్బందికి 23 నెలలుగా
- బకాయిపడ్డ జీతాలు విడుదల చేసింది.
- సీబీఎస్ఈ బోర్డు పరీక్షలకు పిల్లలు సన్నద్ధంగా లేకపోవటంతో, ఎస్సెస్సీ విధానంలోనే పరీక్షలకు వెసులుబాటు కల్పించింది.
- జూనియర్ కాలేజీల్లో 700మంది సిబ్బంది సేవలను పునరుద్ధరించింది.
- 476 ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో 3619 మంది కాంట్రాక్టు లెక్చరర్ల సేవలు పునరుద్ధరించింది.
- టీచర్లు బాత్‌రూమ్‌ల ఫోటోలు తీయాలనే నాటి జగన్ ప్రభుత్వ ఆదేశాలను రద్దు చేసింది.
- రాష్ట్రవ్యాప్తంగా 35 వైద్య కళాశాలల్లో 6,210 ఎంబీబీఎస్ సీట్ల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది.
- ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 488 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంది.
- విద్యాలయాల్లో విద్యా కమిటీల్లో రాజకీయ జోక్యాన్ని నిషేధిస్తూ విద్యా మంత్రి నారా లోకేష్ ఆదేశాలు జారీ చేశారు.

జగన్ జమానాలో చెదపట్టిన విద్యావ్యవస్థకు జవసత్వాలు అందించే సంకల్పంతో కూటమి సర్కారు చేపట్టిన నూతన సంస్కరణల విధానం.. విద్యా వ్యవస్థ ఉజ్జ్వల భవిష్యత్‌కు బాటలు వేస్తోంది.

-సాజన్య బొర్రా, అనలిస్ట్

చైతన్యరథం

# మూలపాడు స్టేడియంలో క్రికెట్ అకాడమీ ఏర్పాటుకు కృషి

## ◆ఏసీఏ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ వెల్లడి

విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మూలపాడులోని క్రికెట్ స్టేడియంలో సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయటానికి సన్నహాలు చేస్తున్నట్లు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. క్రికెట్ అకాడమీ ఏర్పాటుకి సంబంధించి డిజైన్లు తయారు చేసి ఏడాదిలోపు ప్రారంభిస్తామని ప్రకటించారు. ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు గ్రామంలోని డాక్టర్ గోకరాజు లైలా, గంగరాజు ఏసీఏ క్రికెట్ స్టేడియాన్ని సోమవారం ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్, ఏసీఏ కోశాధికారి దండమూడి శ్రీనివాస్‌తో కలిసి సందర్శించారు. వీరికి ఏసిఏ అడ్మిన్ మేనేజర్ జి శ్రీనివాసరావు , కేడీసీఏ సెక్రటరీ ఎం. రవీంద్ర చౌదరి, కేడీసీఏ జాయింట్ సెక్రెటరీ రజనీకాంత్‌లతో పాటు సాదరస్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మూలపాడు క్రికెట్ స్టేడియంలోని రెండు మైదానాలు పరిశీలించారు. అనంతరం ఎంపీ కేశినేని



శివనాథ్ మాట్లాడుతూ... రాజధాని ప్రాంతం మంగళగిరితో పాటు, మూలపాడులో కూడా రెండు క్రికెట్ స్టేడియాలు ఉండటం ఆనందంగా ఉందన్నారు. ఈ రెండు స్టేడియాలను ఏడాదిలోపు అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసువస్తామని తెలిపారు. మూలపాడు క్రికెట్ మైదానంలో రెండవ గ్రౌండ్‌లో పిచ్ మరో నెలరోజుల్లో అందుబాటులోకి వస్తుందన్నారు. క్రికెట్ స్టేడియంకి వచ్చేందుకు ఉన్న మూడు రహదారులను అభివృద్ధి చేయాలని ఇప్పటికే అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ఏసీఏ గ్రామీణ ప్రాంతాల్లోని క్రికెట్ క్రీడాకారులను వెలికితీయటానికి పనిచేస్తుందన్నారు. ఐపిఎల్, ఏపీఎల్ రావటం వల్ల క్రికెట్‌లో క్రీడాకారులకి చాలా అవకాశాలు వచ్చాయని తెలిపారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో క్రికెట్ గ్రౌండ్స్ లేని రూరల్ ప్రాంతాల్లో ఏసీఏ తరుపున గ్రౌండ్స్ ఏర్పాటు చేయటానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మూలపాడు పార్టీ అధ్యక్షులు కాకి నాగరాజు, ఇబ్రహీంపట్నం మండల పార్టీ అధ్యక్షులు రామినేని రాజా, రాష్ట్ర కార్యనిర్వహాక కార్యదర్శి జంపాల సీతారామయ్య, జిల్లా కార్యనిర్వహాక కార్యదర్శి గరికపాటి శివ, మాజీ ఎంపీపీ బలం బాబు, టీడీపీ సీనియర్ నాయకులు మాగంటి నరసింహా చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు

## ◆ రూ.1.63 కోట్లతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి శంకుస్థాపన



గుంటూరు (చైతన్యరథం): కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు పెడుతుందని, గుంటూరు నగరం 44వ డివిజన్‌లో రూ.1.63 కోట్లతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కొరిటిపాడు గాంధీ విగ్రహం వద్ద నుండి చాగంటి సాంబిరెడ్డి వీధి వరకు 250 మీటర్లు సీసీ రోడ్డు, యూజిడి పనులు, సైడ్ కాలువల పనులు రూ.90లక్షలు, కరణంవారి వీధిలో 300 మీటర్ల సీసీరోడ్డు, యూజిడి పనులు, సైడ్ కాలువల పనులు రూ.73లక్షలు ఇలా మొత్తంగా రూ. 1 కోటి 63 లక్షలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. గత వైసీపీ పాలకుల అనాలోచిత నిర్ణయాల కారణంగా అభివృద్ధి పనులు నాసిరకంగా జరిగాయని, ప్రణాళిక లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని, నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెడతామని హెచ్చరించారు. గుంటూరు నగరవాసులకు మెరుగైన మౌలిక వసతులతో పాటు కనీస సౌకర్యాలు కల్పిస్తామని ఎమ్మెల్యే మాధవి హామినిచ్చారు. అనంతరం కోరిటేపాడు పార్క్ గేటు వద్ద ఏర్పాటు చేయబడిన ఎమ్మెల్సీ ఓటరు నమోదు, తెలుగుదేశం సభ్యత్వ నమోదు కేంద్రాన్ని పరిశీలించారు. ఎమ్మెల్సీ ఓటర్ నమోదుకు మరో 2 రోజులు మాత్రమే గడువు ఉన్నందున 2021 నాటికి పట్టభద్రులైన ప్రతిఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకొని, అలపాటి రాజేంద్రప్రసాద్‌కు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాధవి కోరారు. తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యుడిగా చేరటానికి ప్రతి ఒక్కరు 2 సంవత్సరాల కాల వ్యవధితో ఉన్న సభ్యత్వాన్నిరూ.100 చెల్లించి సభ్యత్వాన్ని పొందాలన్నారు. సభ్యత్వ నమోదు తీసుకోవడం ద్వారా రూ.5 లక్షల ప్రమాద భీమా వర్తిస్తుందని, మట్టి ఖర్చుల కింద రూ.10 వేలు అందించడం జరుగుతుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో యర్రకుల శ్రీనివాస్‌రావు, పవన్ వెంకి, కన్నసాని రాజా, కన్నసాని బాజీ, మద్దిరాల మ్యాని, కసుకుర్తి హనుమంతరావు, ఈరంటి వరప్రసాద్, బెజవాడ కృష్ణరెడ్డి, కటకం సెట్టి విజయలక్ష్మి, ఆవుల వెంకటేశ్వరావు, కొల్లి అనిల్, దుడికి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

### టీడీపీ ఎన్ఆర్ఐ డాల్లస్ ఆధ్వర్యంలో

# ఎమ్మెల్యే యార్లగడ్డకు ఆత్మీయ అభినందన సభ

## ◆పెద్ద ఎత్తున పాల్గొన్న ఎన్ఆర్ఐలు



గన్నవరం (చైతన్యరథం): అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ తరపున కూటమి అభ్యర్థిగా కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గం నుంచి పోటీ చేసి అత్యధిక మెజారిటీతో విజయాన్ని సాధించిన యార్లగడ్డ వెంకట్రావు మొదటిసారిగా అమెరికా పర్యటనకు వెళ్ళారు. అమెరికాలో పర్యటిస్తున్న యార్లగడ్డకు అక్కడి ఎన్ఆర్ఐ టీడీపీ డాల్లస్ అధ్వర్యంలో టెక్సాస్‌లో మీట్ అంట్ గ్రీట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ఎన్ఆర్ఐలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు యార్లగడ్డకు పూర్ణ కుంబంతో స్వాగతం పలికారు. అనంతరం తెలుగుదేశ వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ... తన గెలుపు కోసం ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయ సహకారాలు అందజేసిన ఎన్నారైలకు కృతజ్ఞతలు తెలిపారు. దివంగత ఎన్టీఆర్‌తో తన కుటుంబ సభ్యులకు ఆత్మీయ సత్సంబంధాలు ఉండేవన్నారు. విజ్ఞులైన గన్నవరం నియోజక వర్గ ప్రజలకు తనకు అందించిన అఖండ విజయానికి నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. యువత ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని అన్నారు. నియెజకవర్గాన్ని రాష్ట్రంలో మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని యార్లగడ్డ పునరుద్ఘటించారు.

# నీటి ప్రమాదాలను నివారించండి

## ◆ప్రజల్లో చైతన్యం కలిగించాలని అధికారులకు గొట్టిపాటి లక్ష్మి సూచన



దర్శి (చైతన్యరథం): నియోజకవర్గంలోని చెరువులు, కాలువల్లో నిత్యం చోటుచేసుకుంటున్న నీటి ప్రమాదాల వార్తలు వింటుంటే ఎంతో బాధాకరంగా ఉంటుందని, నీటి ప్రమాదాల పట్ల ప్రజల్లో చైతన్యం కలిగించాలని అధికారులకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మి సూచించారు. దర్శి మండలం చింతలపాలెం చెరువులో పట్టణానికి చెందిన హరిజనవారిపాలెంకు చెందిన యువకుడు గల్లంతవ్వడం ఎంతో బాధాకరమన్నారు. దర్శి పట్టణంలోని కురిచేడు రోడ్‌లో ఉన్న సాగర్ కాలువలో, భీమవరంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా ఈతకు వెళ్లిన యువకులు గల్లంతు కావడం ఎంతో బాధ కలిగించిందన్నారు. ఇప్పటికైనా పోలీస్ శాఖ అప్రమత్తమై ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గంలోని పట్టణ, గ్రామాల్లోని కాలువలు, చెరువులు, వాగుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అవసరమైతే స్వచ్ఛంద సేవ సంస్థల సహకారాన్ని కూడా తీసుకోవాలన్నారు.



# సభ్యత్వ నమోదును విజయవంతం చేయండి

## ◆శ్రేణులకు పిలుపునిచ్చిన మాజీ మంత్రి నెట్టెం రఘురామ్

జగ్గయ్యపేట (చైతన్యరథం): టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు మాజీమంత్రి నెట్టెం రఘురామ్ పిలుపునిచ్చారు. సోమవారం తన నివాసంలో నూజివీడు నియోజకవర్గ రాష్ట్ర పరిశీలకుడు గింజుపల్లి రమేష్, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశంపార్టీ అధికార ప్రతినిధి షేక్ అన్వర్, తెలుగుదేశం నాయకులు సూర్యదేవర వెంకట లక్ష్మీ నరసింహారావు(బుజ్జి)లకు డిజిటల్ సభ్యత్వాలను రఘురామ్ అందజేశారు. ఈ సందర్భంగా నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ... ఎన్టీఆర్ జిల్లాలోని జగ్గయ్యపేట నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ సభ్యత్వం పెద్దఎత్తున జరుగుతోందని అన్ని వర్గాల ప్రజలు పెద్దఎత్తున ఈ సభ్యత్వ కార్యక్రమంలో పాలుపంచుకుంటున్నారని అన్నారు. కేవలం ఎనిమిది రోజుల్లోనే 10 లక్షల సభ్యత్వాలు రాష్ట్రవ్యాప్తంగా నమోదయాయని, తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి ఐదు లక్షల ప్రమాద బీమా, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలను తెలుగుదేశం కార్యకర్తలకు అందిస్తుందని రఘురామ్ తెలిపారు.

# పర్యావరణ రక్షణ కోసం.. పశ్చిమ బెంగాల్ యువకుడి సైకిల్ యాత్ర

## ◆టీడీపీ నేతలను కలిసిన కౌశిక్ దాస్

విజయవాడ (చైతన్యరథం): పర్యావరణ పరిరక్షణ కోసం... ప్రకృతిని కాపాడుకోవాలంటూ.. మొక్కలు పెంచాలంటూ... పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన కౌశిక్ దాస్ అనే యువకుడు నదియా జిల్లా కళ్యాణి ప్రాంతం నుండి సైకిల్ యాత్రను చేపట్టాడు. అందులో భాగంగా... వివిధ రాష్ట్రాలను దాటి ఏపీకి చేరుకున్నాడు. సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో పొలిట్ బ్యూరో సభ్యులు వర్లరామయ్య, టీడీపీ నేతలు బుచ్చి రాంప్రసాద్, కోడూరు అఖిల్‌లను కలుసుకొని.. పర్యావరణహితం కోసం తాను చేస్తున్న యాత్రను వారికి తెలియజేశాడు. ఏపీలో పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని.. మొక్కలు నరకడాన్ని నిషేధించాలని, మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించాలని కౌశిక్ దాస్ కోరాడు. భవిష్యత్ తరాల బాగు కోసం.. మంచి సమాజం కోసం, ప్రజా ఆరోగ్యం కోసం పర్యావరణాన్ని కాపాడుకోవడం ఎంతో మేలని కౌశిక్ సూచించారు. తాను 14 రోజుల నుండి యాత్ర చేపట్టినట్లు.. నేటికి 1400 కిలోమీటర్లు పూర్తి చేసుకున్నట్లు తెలిపాడు. తన యాత్రకు సహకరించాలని టీడీపీ నేతలను కౌశిక్ కోరాడు.



ఈ సందర్భంగా నేతలు.. అతన్ని అభినందిస్తూ.. యాత్రను దిగ్విజయంగా పూర్తి చేయాలని ఆకాంక్షించారు. పర్యావరణ పరిరక్షణ కోసం యువత నడుం బిగించడం ప్రశంసనీయమని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ కట్టుబడి ఉండాలని టీడీపీ నేతలు కోరారు.

# కూటమి పాలనతో రాష్ట్రానికి మంచి రోజులు

**◆టీడీపీ ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు**

ముమ్మిడివరం (చైతన్యరథం) : కూటమి పాలనతో రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు వ్యాఖ్యానించారు. సోమవారం ఐ పోలవరం మండలంలోని పోలవరం, మురముల్ల పంచాయతీ పరిధిలోని పితానివారిపాలెంకు మంజూరైన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, భ్రష్టు పట్టిన వ్యవస్థను తిరిగి పునరుద్ధరిస్తున్నామని అన్నారు. వైసీపీ నాయకులు దోచుకోవడమే లక్ష్యంగా పరిపాలన సాగించారని, వైసీపీ పాలనలో నియోజకవర్గంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో దారుణంగా ఉన్న రహదారులను బాగు చేస్తున్నామని అన్నారు. ప్రజలు సైతం రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని బుచ్చిబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నరసాపురం నియోజకవర్గ పరిశీలకులు గుత్తుల సాయి, మాజీ డీ.సి సాగిరాజు సూరిబాబు రాజు, ఐ పోలవరం మండల పార్టీ అధ్యక్షులు రాయపురెడ్డి నీలకంటేశ్వరరావు, మురముల్ల సర్పంచ్ కాశే రాజబాబు, వీరేశ్వరస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ జంపన భీమరాజు, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు కాకర్లపూడి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# ముమ్మరంగా టీడీపీ సభ్యత్వాల నమోదు

**◆టీడీపీ శాశ్వత సభ్యత్వం స్వీకరించిన టీడీపీ కార్యకర్త గొరిజాల సాంబశివరావు**

**◆సభ్యత్వం అందజేసిన మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్**

మైలవరం (చైతన్యరథం): నియోజకవర్గంలో శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ



సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా జరుగుతోంది. ఇబ్రహీంపట్నం మండలం, మూలపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, సొసైటీ మాజీ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ గొరిజాల సాంబశివరావు (చిన్ని) గారు సోమవారం తెలుగుదేశం పార్టీ శాశ్వతసభ్యత్వం స్వీకరించారు. మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ సభ్యత్వ డిజిటల్ ధ్రువీకరణను అందజేశారు. ఇందుకోసం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి రూ.1లక్ష సొమ్మును పార్టీ కార్యకర్త గొరిజాల సాంబశివరావు ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా చెల్లించారు. మూలపాడు గ్రామంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో సాంబశివరావును ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. నియోజకవర్గంలో విస్తృతంగా టీడీపీ సభ్యత్వాలను నమోదు కార్యక్రమం చేపడుతున్నామని, చంద్రబాబు, లోకేష్ నాయకత్వంలో టీడీపీ మరింత బలం పుంజుకొంటోందని పేర్కొన్నారు. టీడీపీ సభ్యత్వ నమోదులో చరిత్ర సృష్టిస్తోందని, ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 8 రోజుల్లోనే, 10 లక్షలకు పైగా టీడీపీ సభ్యత్వాలు నమోదు కావడం సంతోషంగా ఉందన్నారు. రూ.100తో టీడీపీ సభ్యత్వం తీసుకున్న వారికి రూ.5లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉంటుందని, మట్టి ఖర్చుల కింద రూ.10 వేల ఆర్థిక సాయం పార్టీ చేస్తుందని వసంత కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తుల మనోభావాలతో ఆటలాడుకోవడం దారుణం

**◆జగన్మోహన్‌రెడ్డి బ్యాడ్జితో తిరుమలలో పర్యటించిన అంబటి రాంబాబు**

**◆మండిపడ్డ టీడీపీ నాయకుడు సప్తగిరి ప్రసాద్**



చిత్తూరు (చైతన్యరథం): తిరుమల శ్రీవారి భక్తుల మనోభావాలతో వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు ఆటలాడటం దారుణమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల క్షేత్రంలో శ్రీవారి దర్శనానికి వెళ్తూ చొక్కా జేబుకు జగన్మోహన్‌రెడ్డి బ్యాడ్జ్ ధరించడం దారుణమని, ఇటువంటి చర్యలను తాము ఖండిస్తున్నామని అన్నారు. మదంతో కొట్టుమిట్టాడుతున్న అంబటి... పవిత్రమైన శ్రీవారి నిలయంలో ఇలా బరితెగించి ప్రవర్తించడం దుర్మార్గమన్నారు. వైసీపీ నేతలైన అంబటి, రోజా, విజయసాయిరెడ్డి లాంటి నేతలు మొదటి నుంచి కోట్లాది మంది హిందూ భక్తులతో చెలగాటమాడుతున్నారని, వైసీపీ నాయకులకి దేవదేవుడు వెంకటేశ్వరస్వామి అంటే లెక్క లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఏమి చేసినా చెల్లుతుందని, మనల్ని అడిగే వారు ఎవరూ లేరనే అహంకారంతో వ్యవహరిస్తున్నారని అన్నారు. 'కుక్కతోక వంకర! అంబటి బుద్ధి వంకర టింకర' అన్నట్లుగా!. ఎలుకతోలు తెచ్చి ఏడాది ఉతికిన... నలుపు నలుపే గాని... తెలుపు కాదు అన్నట్టుగా వైసీపీ నాయకుల వ్యవహార శైలి ఉందన్నారు. శ్రీవారి లడ్డూ ప్రసాదంలో వినియోగించే నెయ్యిని వైసీపీ నేతలు కల్తీ చేసి ఘోరమైన అపచారానికి పాల్పడ్డారని, అయినాన ఏమాత్రం పశ్చాత్తం లేకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. మంత్రిగా పనిచేసిన అంబటి రాంబాబుకి శ్రీవారి ఆలయ సంప్రదాయాలు పాటించాలనే కనీస జ్ఞానం లేకపోవడం బాధాకరమన్నారు. తిరుమల క్షేత్రంలో రాజకీయ కార్యక్రమాలు, రాజకీయ బ్యానర్ల ఏర్పాటు, జెండాల ప్రదర్శన, రాజకీయ వివాదాలు చేయకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ ఇవేమీ పట్టించుకోకుండా జగన్మోహన్‌రెడ్డి మెప్పుపొందడం కోసం తిరుమల క్షేత్రాన్ని సైతం అపవిత్రం చేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ నేతలు అంబటి, రోజా, విజయసాయిరెడ్డి లాంటి కొంత మంది నేతలను తిరుమల కొండకు మరో పదేళ్లపాటు రాకుండా నిషేధించాలని సప్తగిరి ప్రసాద్ డిమాండ్ చేశారు. తిరుమల క్షేత్రాన్ని రాజకీయ ప్రచారంగా ఉపయోగించుకున్న అంబటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి సన్నిధిలో రాజకీయాలు చేసేవారికి పుట్టగతులుండవనే విషయాన్ని అంబటి గుర్తుపెట్టుకోవాలని సప్తగిరి ప్రసాద్ హెచ్చరించారు.



# పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు కావాలి

**◆8,13 డివిజన్లలో ఎమ్మెల్సీ ఓట్ల నమోదు కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్**

విజయవాడ (చైతన్యరథం): యువత ఎదుర్కొంటున్న సమస్యలు, నిరుద్యోగం ఇతర అంశాలపై చర్చించి పరిష్కారం అయ్యేలా చేయడంలో శాసనమండలిలో పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీలు చాలా కీలకమని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. అందువల్ల నియోజకవర్గంలో పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ తమ పేరును ఈ నెల 6 తేదిలోగా ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు. సోమవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 8వ డివిజన్‌లో పిన్నమనేని పాలిక్లీనిక్ రోడ్డులోని మదర్‌థెరిస్సా సెంటర్‌లో, 13వ డివిజన్‌లో సాయిబాబా కళ్యాణ మండపం దగ్గర ఎమ్మెల్సీ ఓట్ల జాబితాలో పేర్ల నమోదుపై అవగాహనా కార్యక్రమం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఈనెల 6వ తేదిలోగా పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని చెప్పారు. డిగ్రీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, సాధారణ ఓటు వివరాలు, పాస్‌ఫోర్ట్ ఫోటోలతో ఈ సెంటర్లకు వచ్చి ఓటు నమోదు చేసుకోవాలన్నారు. జాబితాలో నమోదైన పట్టభద్రులు మాత్రమే ఎన్నికల్లో ఓటు వేయడానికి అర్హులని చెప్పారు. అర్హత ఉన్న ప్రతి ఒక్క పట్టభద్రుడు జాబితాలో తక్షణం పేరు నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కోరారు. ఈ కార్యక్రమములో కార్పొరేటర్లు చెన్నుపాటి ఉషారాణి, ముమ్మనేని ప్రసాద్‌తో పాటుగా పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ప్రజల కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం

**◆టీడీపీ న్యూజిలాండ్ వెబ్‌సైట్ ప్రారంభం**

**◆రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతామన్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**

న్యూజిలాండ్ (చైతన్యరథం): ప్రజల కోసం ప్రజల ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం అని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ఆదివారం న్యూజిలాండ్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమానికి బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మతో కలసి హాజరయ్యారు. ఈసందర్భంగా జరిగిన సభలో ఏలూరి మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజలు ఇబ్బంది పడుతున్న తరుణంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు టీడీపీని స్థాపించారన్నారు. తెలుగు జాతి ఉన్నంత కాలం తెలుగుదేశం పార్టీ ఉంటుందన్నారు. గత ఎన్నికల్లో టీడీపీ కూటమి అఖండ విజయం సాధించిందని, ప్రజల ఆశయాలకు ఆకాంక్షకు అనుగుణంగా పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతామని ఏలూరి స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబును అక్రమంగా జైల్లో నిర్బంధించినప్పుడు 100 దేశాల్లో నిరసనలు చేపట్టారని, అందులో న్యూజిలాండ్ వారు ఉండడం మర్చిపోలేనిదన్నారు. అనంతరం న్యూజిలాండ్ వెబ్‌సైట్‌ను ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు. కార్యక్రమంలో మద్దుకూరి దిలీప్, పరతాపరెడ్డి, మజీద్ సామ్యూల్, జితేంద్ర, నిమ్మగడ్డ మమత పాల్గొన్నారు.



అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితకు అనంతపురం పార్లమెంట్ సభ్యుడు అంబిక లక్ష్మీనారాయణ పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

